


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## అనంతపురం
## శ్రీ సత్యసాయి

మంగళవారం, 20 జనవరి 2026

పేజీలు 16




### సత్యం, సమానత్వం, వంటి విలువలను అందించిన

# మహనీయుడు యోగి వేమన

టూరిజం హబ్ గా ఏర్పాటు

**రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితమ్మ**

విశ్వ కవి, ప్రజాకవి యోగి వేమన తన పద్యాల ద్వారా సత్యం, సమానత్వం, మానవత్వం వంటి విలువలను సమాజానికి అందించారు. కుల, మత భేదాలకు అతీతంగా సామాజిక సామరస్యాన్ని నెల కొల్పడమే వేమన బోధనల ప్రధాన లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితమ్మ తెలిపారు.

04

ప్రజాకవి యోగి వేమన బోధనలు సమాజానికి దిశానిర్దేశం...
జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్

వేమన జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహించడం నిర్వహించడం ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు

కటారుపల్లి లో వేమన సమాధిపై పూలమాలలు వేసి నివాళులర్పించిన మంత్రి ,ఎమ్మెల్యేలు, ఎంపీ

### అక్రమార్కులపై, విధుల ఉల్లంఘనలపై

# ఎస్పీ చర్యలు..

### జిల్లాలో ముగ్గురు పోలీసుల సస్పెండ్..



పుట్టపర్తి, మేజర్ న్యూస్: అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమాలకు పాల్పడుతున్న వారితోపాటు విధులలో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ కఠిన చర్యలు చేపట్టారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన శివాంజనేయులను సస్పెండ్ చేస్తూ ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఐదు నెలల క్రితం పుట్టపర్తి అర్బన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన శివాంజనేయులు పలు అవినీతి అక్రమాల కు పాల్పడినట్లు జిల్లా అధికారులకు స్పష్టమైన ఆధారాలు లభించడంతో ఆయనను సస్పెండ్ చేస్తూ ఆదివారం చర్యలు చేపట్టారు. ఇటీవల పుట్టపర్తి అర్బన్ స్టేషన్ పరిధిలో జరిగిన ఓ హత్య కేసుకు సంబంధించి సదరు సిఐ పై ఆరోపణలు వచ్చా యి. అదేవిధంగా పుట్టపర్తి పట్టణ పరిధిలో భూ తగాదాలపై పలువురు బిల్డర్లు, వ్యాపారులతో పాటు ఇతరుల నుంచి అక్రమంగా వసూలు చేసినట్టు జిల్లా అధికారులకు ఫిర్యాదులు అందడంతో వాటిపై విచారణ చేపట్టిన అధికారులు సిఐ పై చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా పది రోజులు క్రితం కదిరి సబ్ డివిజన్ పరిధిలోని తనకల్లు పోలీస్ స్టేషన్ ఎదుట ఓ వివాహేతర కేసుకు సంబంధించి

మిగతా 2లో



### 25న పెన్నహోబిలంలో

# రథసప్తమి వేడుకలు

**ఉదయం 11 గంటలకు స్వామివారి కళ్యాణోత్సవం**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం లక్ష్మీ నరసింహా స్వామి సన్నిధిలో జనవరి 25వ తేదీన రథసప్తమి వేడుకలు నిర్వహించను న్నారు. రథసప్తమి, స్వామికళ్యాణోత్సవంకు సంబంధించి వివరాలను దేవాలయ కార్య నిర్వహణ అధికారి సిఎన్ తిరుమలరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు సోమవారం వెల్లడించారు. స్వస్తిశ్రీ విశ్వావసు నామ సం. మాఘ శు ద్ధ సప్తమి 2026 జనవరి 25వ తేదీన ఆదివారం ఉదయం 11గంటలకు లక్ష్మీ నరసింహా స్వామి వార్ల కళ్యాణోత్సవం శ్రీమత్ వైఖానస ఆగమ

మిగతా 4లో




## హుస్సేనప్ప

# ఇదేమి పాడుబుద్ధి!?

(కథనం-1)

04

**భాగ పరిష్కారం లేకుండా ఉమ్మడి ఆస్తి అక్రమ రిజిస్ట్రేషన్**

**లబోదిబోమంటున్న రక్త సంబంధీకులు**

**మూడో కంటికి తెలియకుండా 30సెంట్లు రూ. లక్షలకు విక్రయం**

**సబ్ డివిజన్ కానీ భూమికి అయినట్లుగా అక్రమ రిజిస్ట్రేషన్ పై ఉన్నతాధికారుల విస్మయం**

**ఇది కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ అధికారి భాగోతం**

అనంతపురం, మేజర్ న్యూస్

అక్రమార్కుల భరతం పట్టి ప్రభుత్వానికి సేవ చేయాల్సిన కొలువులో ఉన్నాడు. ఆ కొలువులో ఆ అధికారి కుటుంబం జీవించగలిగేంత ఆర్థిక భద్రతను ప్రభుత్వం కల్పిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగిగా ఆయనకు లభించిన ఆ అవకాశం వెలకట్టలేనిది. అయితే అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి వారధిగా నిబద్ధతతో విధులు నిర్వహించి అందరికీ ఆదర్శంగా ఉండాల్సిన ఓ ఉద్యోగి సొంత రక్త బంధువులకే మోసం చేసిన ఓ సంఘటన ఇలా వెలుగులోకి వచ్చింది.




అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న ఉమ్మడి ఆస్తి భూమి ఇదే



### మహాకవి యోగివేమనను

# స్మరించడం మనకు గర్వకారణం ఎమ్మెల్యే..

### యోగివేమన జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**గ్రామీణ ప్రాంతాల్లో జ్ఞాన బోధ చేసిన విశ్వ కవి వేమన... ఎమ్మెల్యే సురేంద్రబాబు**

కళ్యాణదుర్గం మేజర్ న్యూస్ : విశ్వ కవి యోగివేమన స్మరిం చడం మనకు గర్వకారణమని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొ న్నారు. కదిరి నియోజకవర్గం, గాండ్లపెంట మండలం, కటారు పల్లిలో యోగివేమన జయంతి వేడుకల్లో మంత్రి సవితమ్మ, ఎంపీ బీకే పార్థసారథి, విప్ కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యే వెంకటప్రసాద్, జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, ఎమ్మెల్యే సురేంద్రబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే సురేంద్రబాబు. విశ్వ కవి యోగివేమన సమాజం లో జరుగుతున్న మూడు నమ్మకాలు మూడు విశ్వాసాలపై పద్య రూపంలో పాడుతూ వాటిని రూపు

మిగతా 2లో

## అక్రమార్కులపై, విధుల ఉల్లంఘనలపై

# ఎస్పీ చర్యలు..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఓ వ్యక్తిని దారుణంగా హత్య చేశారు. పోలీసుల నిర్లక్ష్యం వల్లనే స్టేషన్ ఎదుట హత్య జరిగిందనే విమర్శలు వ్యక్తం కావడంతో అక్కడ పనిచేస్తున్న గోపి తో పాటు హెడ్ కానిస్టేబుల్ రామాంజనేయులు ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జరిచేశారు. క్రమశిక్షణకు, నీతికి నిజాయితీకి పెద్దపీట వేస్తూ జిల్లాలో పోలీస్ శాఖలో పెను మార్పులకు శ్రీకారం చుట్టిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అవినీతికి అక్రమాలకు పాల్పడేవారు సొంత శాఖలో ఉన్న చర్యలు తప్పవనే సందేశాన్ని ప్రజలకు అందజేశారు. జిల్లాలో మట్కా, గ్యాంబ్లింగ్, దొంగతనాలు, గంజాయి, మాదకద్రవ్యాలు అమ్మేవారిపై, వారికి సహకరించే వారిపై సైతం చర్యలు తప్పవనే సంకేతాన్ని పంపడంతో అవినీతి అధికారులలో దడ మొదలైనట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఒక్కరోజులో ముగ్గురు అధికారులపై చర్యలు చేపట్టడంతో జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు ఎస్పీ కఠిన చర్యలు తీసుకుంటున్నారన్న భావన ప్రజలలో నెలకొంటుంది.

## రైల్వే రన్నింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి..

### -వారం పాటు నల్లబ్యాడ్జీలతో బ్యాడ్జీలతో విధులకు హాజరు..



**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** రైల్వే రన్నింగ్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ గుంతకల్లు డివిజనల్ సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, ఎల్ ఆర్ ఎస్ బ్రాంచి కార్యదర్శి ఎస్ మహబూబ్ బాషాలు డిమాండ్ చేశారు. రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్, డివిజనల్ కమిటీలు ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం నుండి ఈనెల 25 వరకు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు అంతరాయం ఏర్పడకుండా నిరసన వారాన్ని పాటిస్తున్నమన్నారు. ఈసందర్భంగా సోమవారం స్థానిక క్రూ లాబీ కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ హ్యాండీక్యాప్డ్ / పైలెట్ సెక్షన్ల సమీక్ష విషయంలో ఏళ్ళతరబడిగా జరుగుతున్న అన్యాయానికి, జాప్యానికి నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. రన్నింగ్ సిబ్బంది సమస్యలకు సంబంధించిన ఫైళ్ళు ముందుకు కదలక పోవడం వల్ల రన్నింగ్ సిబ్బంది తీవ్రమానసిక ఆందోళనకు,ఒత్తిడికి గురవుతున్నారని ఆరోపించారు.నిత్యం రేయింబవళ్ళు రైళ్లను నడిపిస్తూ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ రైల్వే యాజమాన్యం తమ న్యాయమైన హక్కులను , సమస్యలను రైల్వే యాజమాన్యం పరిష్కరించ కుండా జాప్యం చేయడంపై వారు ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యంగా న్యాయబద్ధమైన కిలోమీటర్ అలవెన్స్ (కె ఎం ఏ) ను మౌనంగా చూస్తూ చేజేతులా కోల్పోతున్నామన్నారు.? రైల్వే యాజమాన్యం రన్నింగ్ సిబ్బంది అలసట, కష్టాల గురించి పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. దేశాభివృద్ధిలో రైల్వే రన్నింగ్ సిబ్బంది త్యాగాలను మరచిపోయారని విమర్శించారు. ప్రతి రైల్వే రన్నింగ్ సిబ్బంది సైన్-ఆన్ నుంచి సైన్-ఆఫ్ వరకు కనీసం 120 కిలోమీటర్ల కె ఎం ఏ ను ఎలాంటి కోతలు, కత్తిరింపులు లేకుండా, జాప్యం చేయకుండా తక్షణం అమలు చేయాలని వారు డిమాండ్ చేసారు. ఇకపై రన్నింగ్ సిబ్బంది శ్రమ దోపిడీకి తావు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని, అన్యాయాలు తక్షణం సరిదిద్దాలని కోరారు. విధులకు ఎలాంటి అంతరాయం కలుగకుండా నల్లబ్యాడ్జీలతో ప్రారంభమైన తమ మౌన గర్జన, ఐక్యతే తమ బలం,న్యాయమే తమ డిమాండ్ అని యూనియన్ నినాదమన్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైల్వేరన్నింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహాకవి యోగివేమనను

# స్మరించడం మనకు గర్వకారణం ఎమ్మెల్యే..



▸▸ మొదటి పేజీ తరువాయి

మాపేందుకు గ్రామీణ ప్రాంతాల్లో తిరిగి, బోధించిన మహనీయుని జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం పండుగగా నిర్వహించడం గర్వకారణం అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యోగివేమన కు గుర్తింపు ఉందని, ఇప్పటికీ ఐక్యరాజ్యసమితి యునె స్కో విభాగంలో ప్రపంచ భాష కవులుగా యోగివేమన ను గుర్తించడం, మనందరికీ గర్వకారణం ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. అనంతరం యోగివేమన స్మారక గీతం లోగోను ఆవిష్కరించారు.

## నేడు ప్రజా వేదిక కార్యక్రమం

**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలంలో ఉపాధి హామీపై ప్రజావేదిక కార్యక్రమం ఈ నెల 20వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయభాస్కర్ తెలిపారు. నవంబర్ 29 నుంచి జనవరి 7వ తేదీ వరకు సామాజిక బృందం వివిధ గ్రామ పంచాయతీల్లో తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా 20వ తేది ప్రజా వేదిక ఉంటుందన్నారు.

## ప్రభుత్వ పాఠశాల, హాస్టళ్లలో దోమల నివారణకు క్రిమిసంహారక మందు పిచికారి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా మలేరియా అధికారి డి ఓబులు ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డివిజన్ పరిధిలోని బెలుగుప్ప కేజీబీవీ హాస్టల్లో, బీసీ హాస్టల్లో మరియు వెంకటాద్రిపల్లి హాస్టల్ నందు సోమవారం మలేరియా వర్కర్ల టీమ్ వర్కులచే విద్యార్థులు అనారోగ్యాలకు గురి కాకుండా ఉండేందుకు దోమలనివారణ మందు మలాతీయ ఎన్ డబ్ల్యూ డిపి 25% క్రిమిసంహారక మందును పిచికారి చేయడం జరిగింది. అనంతరం కళ్యాణదుర్గం డివిజన్ మలేరియా యూనిట్ అధికారి తిరుపాలయ్య మాట్లాడుతూ దోమల నివారణ కోసం వసతి గృహాలలో భవిష్యత్తులో జ్వరాలు దరిచేరకుండా ఉండేందుకు పిచికారి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల అనారోగ్య బారిన పడకుండా దోమల నివారణకు, సీజనల్ వ్యాధుల రాకుండా ముందు జాగ్రత్తగా మందును పిచికారి చేస్తున్నట్లు అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ ఓ, విజయకుమార్, సూపర్వైజర్ రమణ, హాస్టల్ హాస్టల్ వార్డెన్ నాగరాజు, కేజీబీవీ ప్రిన్సిపాల్ నాగరత్నబాయి, హెల్త్ అసిస్టెంట్ గోవిందు, అజయ్, ఏఎనంవతీతీచంలు రాధమ్మ, భారతి, ఎం ఎల్ హెచ్ పి, భవానీ ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అభిప్రాయాలకు విలువ ఇవ్వాలంటే గ్రామ, వార్డు కమిటీల నిర్ణయాలు వెంటనే పూర్తి చేయాలి

### మాజీ ఎంపీ తలారి రంగయ్య



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా గ్రామ వార్డు స్థాయి కమిటీల నియామక ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని మాజీ ఎంపీ, నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పట్టణంలో వైఎసఎవతీచర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సోమవారం నాయకులకు కార్యకర్తలకు ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ కమిటీల ఏర్పాటులో జాప్యం చేయకుండా, సమర్థవంతులైన వారికి అవకాశం కల్పించాలని సూచించారు. నియమించిన కమిటీల వివరాలను వెంటనే డిజిటలైజేషన్ చేయాలని డిజిటలైజేషన్ చేయాలని, దీనివల్ల పార్టీ యంత్రాంగానికి, క్షేత్రస్థాయి కార్యకర్తలకు మధ్య సమన్వయం పెరుగుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో ఈ కమిటీలు కీలకపాత్ర పోషించాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. నాయకులందరూ కలిసికట్టుగా పనిచేసే నిర్దేశిత గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్లు సుధీర్, ఎం ఎస్ రాయుడు, పాలబడ్డ చంద్రశేఖర్ రెడ్డి, గోళ్ల సూరి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రంలో 43 ఇంచుల టీవీ అపహరణ

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కల్లూరు అగ్రహారం రైతు సేవా కేంద్రం లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కార్యాలయంలో 43 ఇంచుల టీవీ నీ దొంగలించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ తెలిపారు. ఇందుకు గాను గ్రామ వ్యవసాయ సహాయకులు మండల వ్యవసాయ అధికారి కలిసి ఎస్ఐ గౌస్ కు పిర్యాదు చేసి, తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

## ప్రారంభమైన వెంకటేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవాలు.

### కన్నుల పండుగగా వారం రోజులపాటు. ప్రత్యేక అలంకరణలో గోవిందుడు.



**కుందుర్పి (మేజర్ న్యూస్):** ప్రతిసంవత్సరం మండల కేంద్రంలో ఆనవాయితీగా జరిగే శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి.ఏడు రోజులపాటు నిర్వహించే బ్రహ్మరథోత్సవాల్లో భాగంగా మొదటిరోజు సోమవారం శ్రీవారికి అభిషేకం,స్వస్తి వచనములు,అంకురార్పణ, ధ్వజారోహణం, బలిహరణం మహామంగళహారతి లాంటి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు.ప్రతి సంవత్సరంజరిగే ఈబ్రహ్మోత్సవాలకు ఆంధ్ర, కర్ణాటక,తెలంగాణ నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తుందందున అదనపుబస్సు సర్వీసులను ఏర్పాటు చేయాలని గ్రామసర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి ఆలయ ధర్మకర్త సత్యనారాయణ శాస్త్రిలు తెలిపారు.

## అక్కమ్మ దేవికి ప్రత్యేక పూజలు చేసిన బెస్తరపల్లి కృష్ణమూర్తి



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని అక్కమ్మ దేవి మాతకు బెస్తరపల్లి కృష్ణమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జీకే కృష్ణమూర్తి మాట్లాడుతూ.... నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, సకాలంలో ప్రకృతి కరుణించి రైతులకు పంటలు బాగా పండి, ప్రజలు, రైతులు, అధికారులపై దేవి మాత ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు జీకే కృష్ణమూర్తి పేర్కొన్నారు.

## డ్వామా టెక్నికల్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోండి

### - తహసీల్దార్ కు పిర్యాదు చేసిన రైతులు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మాకు తెలియకుండా, మా అనుమతి తీసుకోకుండా మా పొలంలో సుమారు అర ఎకరంలో గుంతలు పెట్టిన డ్వామా టెక్నికల్ అసిస్టెంట్ శేషు పై చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని మండలంలోని టి.వీరాపురం గ్రామానికి చెందిన రైతులు కొత్తింటి గోవిందు, కొత్తింటి శివ డిప్యూటీ తహసీల్దార్ రతన్ శ్యాం రాయ్ ను వేడుకున్నారు. ఈ మేరకు రైతులు డీటీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు కొత్తింటి గోవిందు మాట్లాడుతూ సర్వే నెంబర్ 49-ఎలో మా చిన్నాన్న కొత్తంటి సుంకప్ప కు 90 సెంట్లు, మరో 90 సెంట్లు మా నాన్న కొత్తింటి నింగప్ప పేరు మీద ఉంది. వారి కుమారులైన నాకు గాని, మా చిన్నాన్న కుమారుడు కొత్తింటి శివప్పకు గాని చెప్పకుండా 50 సెంట్ల భూమిలో గుంతలు పెట్టారని ఆరోపించారు. కావున డ్వామా టెక్నికల్ అసిస్టెంట్పై చర్యలు తీసుకుని, మాకు న్యాయం వారు డిమాండ్ చేశారు.



## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**కుందుర్పి(మేజర్ న్యూస్):** నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్లను ప్రముఖ పారిశ్రామికవేత్త సోమవారం ఆవిష్కరించారు.మండల పరిధిలోని బెస్తరపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, అనేక సహాయ కార్యక్రమాలు చేపడుతున్న బెస్తరపల్లి కృష్ణమూర్తి సూర్యదినపత్రిక క్యాలెండర్లను ఆవిష్కరించారు.సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలు గుర్తించి అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి ఆసమస్యలను పరిష్కరించడంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నాయ న్నారు ఎప్పటికప్పుడు నిజాలను నిర్భయంగారాస్తూ సమాజ అభివృద్ధికి తోడ్ప డుతున్న సూర్యదినపత్రికకు ప్రత్యేకకృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పలువురు నాయకులతో కలిసి క్యాలెండర్లను ఆవిష్కరించారు

## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్

పామిడి మేజర్ న్యూస్ : పామిడి మండలంలో గోడౌన్ నందు ఏపీ మార్క్ ఫెడ్, నా ఫెడ్ వారి ఆధ్వర్యంలో కందులు కొనుగోలు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఈశ్వర్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులను ఆదుకునే ప్రభుత్వం ఎన్డీఏ కూటమి ప్రభుత్వమని తెలియజేశారు. ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠ ధర ఒక్క క్వింటాకి 8000 రూపాయలు ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుంది కావున ఈ అవకాశాన్ని పామిడి మండలంలో ఉండే రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు. అనంతరం కంది రైతులు మాట్లాడుతూ.. ఇదివరకు ఎప్పుడు రైతులకు సరైన గిట్టుబాటు ధర అందేది కాదు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు గిట్టుబాటు ధర కల్పించిన ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత గుమ్మనూరు ఈశ్వర్ రైతులం



దరూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ గుర్రాల సూర్య ప్రతాప్, వైస్ చైర్మన్ కొట్టం మాలిక్ బాషా, డైరెక్టర్లు, రైతులు అలాగే ఎన్డీఏ కూటమి నాయకులు ప్రభాకర్ చౌదరి, బొల్లు శ్రీనివాస రెడ్డి, జింకల సంజీవ, గౌస్ పీరా, ముసలి రెడ్డి,సురేష్ రెడ్డి, చికెన్ శీనా యాదవ్,బొమ్మ మోహన్, కాయల మహేష్, జనసేన ధనుంజయ, బీజేపీ అంజి నాయక్, పూజారి లక్ష్మి దేవి,రామాంజనేయులు నాయక్, చీమల రాము, నాగిరెడ్డి, సత్యనారా యణ రెడ్డి,భాస్కర్ నాయుడు, రాజేష్ నాయక్, రమేష్ నాయక్, వడ్డే ఆనంద్ బాబు, పల్లె శ్రీనివా సులు, పామిడి పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్త లు, అనుబంధ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

## రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలి

### జూనియర్ కళాశాల విద్యార్థినులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రహదారి భద్రత మనందరి బాధ్యతగా భావించాలని, రోడ్డు భద్రత నియమాలపై బాల బాలికలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి మనోహర్ రెడ్డి, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షాషావలి తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రత నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ 18ఏళ్ల లోపల బాల బాలికలు డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి అని గుర్తు చేశారు. లైసెన్స్ కలిగిన వారు మాత్రమే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే 108కి ఫోన్ చేసి సమాచారం తెలపాలన్నారు. మద్యాన్ని సేవించి వాహనం నడపడం, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపడం ప్రమాదకరమని తెలిపారు. తమ కళ్లెదుటే రోడ్డు ప్రమాదాలు జరిగితే గుడ్ సమరిటన్ ప్రాథమిక విధుల్లో భాగంగా బాధితులను తక్షణమే ఆసుపత్రులకు తరలించాలని, అలాంటి వారికి చట్టం రక్షణగా నిలుస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల బాలికలు పాల్గొన్నారు.

## ఇద్దరు చైన్ స్నాచర్స్ అరెస్ట్

### బంగారు చైను, వాహనాలు స్వాధీనం

### మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన అర్బన్ సీఐ

రాయదుర్గం, మేజర్ న్యూస్: మండలంలోని 74 ఉడేగోళంలో ఈనెల 13వ తేదీన కిరాణా షాపులో ఉన్న రాజన్న భార్య సునీత మెడలోని బంగారు గొలుసు లాక్కెళ్లిన ఇద్దరు చైన్ స్నాచర్స్ ను సోమవారం గుండ్ల పల్లి క్రాస్ వద్ద పట్టుకుని అరెస్ట్ చేసినట్లు అర్బన్ సీఐ జయనాయక్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన అరెస్ట్ వివరాలను వెల్లడించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు ఆర్డీటీ కాలనీకి చెందిన ఎరుకల వేణు అలియాస్ దేవరకొండ వేణు, కేబీ రాజు అలియాస్ సలీం అనే ఇద్దరు 13వ తేదీ మధ్యాహ్నం కిరాణా షాపుకు వెళ్లి సిగరెట్ ప్యాక్ అడిగారు. సిగరెట్ ప్యాక్ ఇవ్వడానికి వెనక్కి తిరిగిన కిరాణా షాపు నిర్వాహకురాలు సునీత మెడలోని బంగారు చైనును ఎరుకుల వేణు దొంగలించాడు. ఆమె తేరుకుని గట్టిగా కేకలు పెట్టింది. వెంటనే కంబదూరు రాజు(కేబీ రాజు) అలియాస్ సలీం అనే వ్యక్తి కత్తితో ఆమెను భయపెట్టి అక్కడి నుండి పరారయ్యారు. అయితే నాలుగు తులాల మంగళ సూత్రం చైను రెండు భాగాలు గా తెగిపోవడంతో, మొత్తం నాలుగు తులాల్లో తులం మాత్రమే దొంగల చేతికి చిక్కింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాము.



జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రెండు బృందాలుగా ఏర్పడి సీసీ పుటేజీల ఆధారంగా గాలింపు చేపట్టాము. గుండ్లపల్లి వద్ద ఉన్న గొలుసు దొంగలను పట్టుకుని విచారించగా నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు. వారి నుండి తులం బంగారం, పల్సర్ , యూనికార్న్ ద్విచక్ర వాహనాలతో పాటు కత్తిని స్వాధీనం చేసుకుని, ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, రిమాండ్ కు పంపినట్లు ఆయన తెలిపారు. శెట్టూరు మరియు కుందుర్పి పోలీసు స్టేషన్ ఏరియాలతో పాటు జిల్లాలోని తాడిపత్రి, శింగనమల, అనంతపురం 4వ టౌన్, 1 టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్లు, నార్పల, కళ్యాణదుర్గం టౌన్, కంబదూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్, మోటార్ వాహనాల చోరీల్లోను మరియు పలు దొంగతనాల కేసుల్లో వీరు ముద్దాయిలుగా ఉన్నారు. వీరి పై జిల్లా వ్యాప్తంగా 25 కేసులు నమోదు అయినట్లు ఆయన వెల్లడించారు. గతంలో కూడా వీరు రిమాండ్ కు వెళ్లి వచ్చారన్నారు. కావున వీరిపై ప్రత్యేక నిఘా ఉంచి, అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జీఎస్ఆర్ ప్రసాద్, పోలీసులు పాల్గొన్నారు.

## ఉద్దేహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సీసీ కెమెరాలు వితరణ

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉద్దేహాల్ కు 35వేల రూపాయల విలువ కలిగిన 8సీసీ కెమెరాలను ఉద్దేహాల్ గ్రామ పెద్దలు గుర్రం వెంకటస్వామి (సొల్లాపు రం బాబు) దాతృత్వంతో పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల పాఠశాల ప్రాంగణంలో అసాంఘిక కార్యక్రమాలు మందుబాబుల బెడద తప్పుతుందని గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వై ఆదిశేషయ్య మాట్లాడుతూ విద్యార్థుల భద్రత సంక్షేమం దృష్ట్యా దాత యొక్క సహకారంతో వీటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం దాతను అభినందించడం జరిగిందన్నారు. పాఠశాల మాజీ కమిటీ చైర్మన్ వి దుర్గాప్రసాద్ ఉపాధ్యాయులు పవన్ కుమార్, శ్రీదేవి, సునీత, నాగరాజు, సుధీర్ కుమార్, రాజేశ్వరి, కృష్ణవేణి హిమబిందు, శంకర్ రెడ్డి, రషీదా, కృష్ణంరాజు సిఆర్పి అమరేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## కూడేరు మండలంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

### పశువైద్యదికారి డాక్టర్ శ్రీనివాసులు.



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలంలో 19 జనవరి నుండి 31 జనవరి వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కూడేరు మండల పశు వైద్యదికారి డాక్టర్ శ్రీనివాసులు. పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సోమవారం గొటుకూర్ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ పశు ఆరోగ్య శిబిరం. లో పశువులకు చిన్న దూడలకు గొర్రెల కు మేకల కు నట్టల నివారణ మందులు తా పించడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో పశువైద్యదికారి డాక్టర్ శ్రీనివాసులు.వి ఏ బాష ఏ హెచ్ ఏ రామాంజనేయులు. దామోదర. భవాని. గోటుకూర్ గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రావణి శ్రీ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ పరిధిలో పలువురు పేదలకు క్యాంపు ఎమ్మెల్యే కార్యాలయంలో 41,38,733 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్న పేదలకు భరోసా ఇవ్వడం చాలా సంతోషమని తెలిపారు. పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న సీఎం చంద్రబాబు నాయుడు కి నియోజకవర్గ ప్రజల తరుపున ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాయల అనిల్ కుమార్ యాదవ్ ,అనంత నాయుడు,బోయ పక్కీరప్ప మరియు టిడిపి నాయకులు,సిఎంఆర్ ఎఫ్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి - అధికారులు, నాయకులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామం నందు ఏపీ ప్రభుత్వం మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో కందులు కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్, వెంకటరామిరెడ్డి, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్, మాజీ ఎంపిటిసి కంచి రాముడు, నక్కలపల్లి వెంకటరామిరెడ్డి నాఫెడ్ సిబ్బంది మనోహర్ రెడ్డి పాల్గొని సోమవారం కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మార్క్ఫెడ్ వారి సహకారంతో, ఈ కేవైసీ చేయించుకున్న రైతులు నుండి కనీస మద్దతు ధర రూ.8000కు కొనడం జరుగుతుందని తెలిపారు. మార్క్ఫెడ్ వారికి విక్రయించడం కొరకు రైతులు ఖచ్చితంగా వారి గ్రామానికి సంబంధించిన రైతు సేవ కేంద్రాల నందు పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మార్క్ఫెడ్ ద్వారా ఎకరానికి గరిష్ఠంగా నాలుగు క్వింటాళ్లను కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, ఈశ్వర్, కల్లప్ప, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లారమ్మ ఆలయ నిర్మాణం కోసం స్థలం పరిశీలన



బొమ్మనహల్, మేజర్ న్యూస్ : బొమ్మనహల్ మండలం దర్గా హొన్నూరు గ్రామంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ హరిత, గ్రూపు దేవాలయాల ఇంఛార్జి అధికారి బి బాబు కొల్లారమ్మ ఆలయం నిర్మాణం కోసం స్థలం పరిశీలించారు. మాజీ సర్పంచ్ వై కేశప్ప పోతప్ప స్వామి దేవాలయం, కొల్లాపురమ్మ ఆలయం నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దేవాలయాల సంబంధీకులు వివిఎల్ రామాంజినేయులు, ఆనంద, వి నాగప్పు, వి ఎల్ హిమాచల, వి నాగరాజు, పి వన్నూరు స్వామి, పి నాగరాజు, మహమ్మద్ రఫీ గురుమూర్తి, పాల్తూరు వన్నప్ప, లింగన్న నాగేంద్ర, పాతన్న, పోతప్ప గుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దుకాణాల వద్ద వాహనాలు ఆగితే మీదే బాధ్యత

### ఎస్సై మహేష్.




కుందుర్పి (మేజర్ న్యూస్): మండలకేంద్రంలో వ్యాపార దుకాణాల ముందు వాహనాలు ఆగి ఉంటే ఆ బాధ్యత దుకాణా యజమానులదేనని కుందుర్పి ఎస్సై మహేష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో జిల్లాస్థాయిని తలపించే రీతిలో ట్రాఫిక్ ఉండటంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఇది గమనించిన ఎస్సై మహేష్ ప్రధానరహదా రుల్లోని వ్యాపార దుకాణ యజమానులశీదరితో సోమవారం సాయంత్రం పోలీస్ స్టేషన్లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.వారితో మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యలో ప్రధానంగా వ్యాపార సముదాయాల ముందు చిందరవందరగా వాహనాలు వదలడం వల్ల ట్రాఫిక్ సమస్య తీవ్రంగా తయారయిందని,ట్రాఫిక్ నియంత్రణలో బాగంగా మీమీవ్యాపార దుకాణాల ముందు వాహనాలను ఆగకుండా మీరేబాధ్యత తీసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వాహనాలు ఆపితే వాహనదారులతో పాటు దుకాణదారులకు కూడా జరిమానా విధిస్తాం అన్నారు. అంతేకాకుండా ప్రధాన రహదారులకు ఇరువైపులా నివాసం ఉన్నవారు తమ ఇండ్లముందు ఎలాంటి వాహనాలు ఉంచొద్దన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది దుకాణ యజమానులు పాల్గొన్నారు.




## సత్యం, సమానత్వం, వంటి విలువలను అందించిన
# మహనీయుడు యోగి వేమన

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** కదిరి నియోజక వర్గంలోని గాండ్లపెంట మండలం కటారుపల్లి గ్రామంలో సోమవారం కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో అత్యంత వేడుకగా, పండుగ వాతావరణంలో కన్నుల పండువగా విశ్వకవి, ప్రజాకవి యోగివేమన రాష్ట్రస్థాయి జయం తోత్సవాలు 2026 ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గొల్లపల్లి నుంచి కటారుపల్లియోగివేమన స్మారక కేంద్రం వరకు సాంప్రదాయ చెక్కభజన బృంద కళాకారులు, డప్పు వాయిద్యాలు, "యోగి వేమన పద్యాల" ప్లకార్డులతో వందలాది విద్యార్థిని విద్యార్థుల తో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ వేడుకలలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, ఎంపీ బీకే పార్థసారథి, శాసనసభ్యులు కంది కుంట వెంకటప్రసాద్, అమిలినేని సురేంద్ర బాబు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు హాజరయ్యారు. ముందుగా ముఖ్య అతిథులందరూ యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ. వేమన ప్రజాకవి, సంఘ సంస్కర్త అని కొనియాడారు. విశ్వదాభిరామ వినురవేమ అంటూ వేమన రాసిన పద్యాలు తెలుగునాట ఎంతో ప్రాచుర్యం పొందాయన్నారు. సామాన్యులకు అర్థ మయ్యేలా తెలుగు వాడుక భాషలో పద్యాలు బోధిస్తూ, సామాజిక చైతన్యానికి వేమన ఎంతో కృషి చేశారన్నారు. వేమన కనుమూసిన కటారుపల్లి గ్రామం లోనే ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించుకోవడం ఆనందకర విషయమ న్నారు. వేమన సందేశాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి సవిత పిలుపు నిచ్చారు.

**పర్యాటక హబ్ గా రాయలసీమ :** చదువు లేనివాడు చచ్చినవాడు... చదువుకున్నవాడు సంజీ వుడు.. విశ్వదాభిరామ వినురవేమ...అని యోగి వేమన విద్య ప్రాముఖ్యతను ఆనాడే చెప్పారని మంత్రి సవిత గుర్తు చేశారు. వేమన బోధనలను ప్రాధాన్యమిస్తూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో విద్య వ్యవస్థ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కళలు, కళాకారులకు ఎంతో ప్రాధాన్యం వస్తోందన్నారు. యోగి వేమన, శ్రీ సత్యసాయి బాబా, శ్రీకృష్ణదేవరాయుల రెండో రాజధాని పెనుకొండ.. ఇలా చారిత్రక ఆనవాళ్లతో రాయలసీమ ఎంతో ప్రఖ్యాతిగాంచిందన్నారు. రాయలసీమ పర్యాటకంగా ఎంతో గుర్తింపు పొందింద న్నారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి కోసం రూ.19 వేల కోట్ల మేర పెట్టుబడు లకు ఒప్పందాలు కూడా చేసుకుంద న్నారు.రాయలసీమను పర్యాటక హబ్ గా మార్చడానికి సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్య మిస్తోందని మంత్రి పేర్కొన్నారు.



**కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ..** ప్రజాకవి యోగివేమన బోధనలు సమాజానికి దిశానిర్దేశం చేస్తాయన్నారు. వేమన పద్యం తెలియని తెలుగు వారు ఉండరు అని నానుడి." విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి వేమన బోధనలను గుర్తుంచు కొని సమాజంలో ఉన్నతంగా ఎదగాలి. కటారిపల్లి గ్రామంలో ఈ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిం చడం ఎంతో ఆనందంగా ఉంది. ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యే, ఇతరులు అందరికీ కూడా అభినందనలు తెలియజేస్తున్నానని కలెక్టర్ పేర్కొన్నారు.

**కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ..** నేటి ఆర్టిఫిషియల్ యుగంలో కూడా 17వ శతాబ్దిలో పాడిన ఒక మహ నీయునిస్మ రించుకుంటున్నామంటే యోగివేమన ఎంత గొప్ప ప్రజాకవో మనమందరము గుర్తుంచుకోవాలన్నారు. సమాజంలోని రుగ్మతలను రూపు మాపడానికి చిన్న చిన్న పదాలతో సమాజ చైతన్యాన్ని కలిగించిన విశ్వ కవి ప్రజా కవి యోగివేమన. ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి తన సాయి శక్తుల కృషి చేస్తామన్నారు. కులాలకు మతాలకు అతీతంగా అందరి పండుగలను రాష్ట్ర పండుగలుగా జరుపుతున్న మన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ ప్రాంతం, నియోజక వర్గానికి మంచి చేయడానికి అలాగే కటారు పల్లె ,గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ తిమ్మమ్మ మర్రిమాను, శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం, పాలపాటిదిన్నె అంజనేయస్వామి ఆలయంను, ప్రశాంతి నిలయం, లేపాక్షి ని అనుసంధానం చేసి అన్నింటినీ కలుపుతూ ఇక్కడ ఒక టూరిజం హబ్ ఏర్పాటుకు రూ.6.30 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగు తుందన్నారు. యోగి వేమనకు ప్రాచుర్యం కల్పిస్తూ.. ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించడం గర్వంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నిర్మాణాత్మకంగా అడుగులు వేయడం జరుగుతోంది. ముఖ్య మంత్రి పిలుపుమేరకు టెక్నాలజీని వినియోగించుకుని వేమన పద్యానికి ప్రాచుర్యం కల్పిస్తూ పిల్లల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చే లా ఏఐ యాప్ ని రూపొందిస్తున్నట్లు చెప్పారు. భవిష్య త్తులో కటారపల్లిని యోగివేమన మండలంగా ప్రకటించేలా కృషి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం విజయవం తనికి సహకరిం చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు, కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.

**వేమన సమాధి వద్ద ప్రత్యేక నివాళులు :** అంతకుముందు కటారుపల్లిలోని యోగి వేమన సమాధిని మంత్రి సవితమ్మ, ఎంపీ బీకే పార్థసారథి, జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, కాలవ శ్రీనివాసులతో అనంతపురం జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు తదితరులు వేమన సమాధి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఘన నివాళులర్పించారు. ఈ వేడుకలలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, డిఆర్డియే పీడీ, పర్యాటక శాఖ ఇంచార్జి అధికారి నరసయ్య, ఆర్డిఓ వివిఎస్ శర్మ, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, రెవెన్యూ, ఎంపీడీవో కార్యాలయ అధికారులు, కళాకారులు, సాహితీ అభిమానులు, ప్రజలు అశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## 25న పెన్నహోబిలంలో
# రథసప్తమి వేడుకలు

▸▸ మొదటి పేజీ తరువాయి




శాస్త్రం ప్రకారం వైభవంగా జరగనున్నట్లు తెలిపారు. రథసప్తమి పర్వదినం సందర్భంగా వేకువ జామునే ఐదు గంటల నుంచి 6 గంటల వరకు నరసింహస్వామి వారికి, శ్రీ లక్ష్మీ అమ్మవారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు స్వామివారికి సహస్రనామార్చన, తదుపరి శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి వారు సూర్యప్రభ వాహనం, గోవాహనం, హనుమంత వాహనం, గరుడ వాహనంలో ఆలయ పురవీధుల వెంబడి విహరించనున్నట్లు తెలిపారు. తదనంతరం స్వస్తిశ్రీ విశ్వావసు నామ సం మాఘ శుద్ధ సప్తమి జనవరి 25వ తేదీన ఆదివారం ఉదయం 11గంటలకు శ్రీమత్ వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరగనున్నట్లు దేవాలయ కార్యనిర్వాణాధికారి సి. ఎన్ తిరుమలరెడ్డి వెల్లడించారు. ఫిబ్రవరి 8వ తేదీన ఏటి గంగమ్మ తిరునాళ్లు మాఘమాసం మూడవ ఆదివారం పెన్నహోబిలం సమీపాన ఉన్న పెన్నా నదిలో ఫిబ్రవరి 8వ తేదీన ఏటి గంగమ్మ తిరునాళ్లు జరగనున్నట్లు ఈవో సిఎన్ తిరుమలరెడ్డి తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై పెన్నా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి పాప విముక్తులు కావాలని ఆకాంక్షించారు.

# హుస్సేనప్ప ఇదేమి పాడుబుద్ధి!?


▸▸ మొదటి పేజీ తరువాయి

**ఆ వివరాలను ఒకసారి పరిశీలిస్తే..**


అనంతపురం రూరల్ మండలం తాటిచెర్ల పొలం సర్వే నెంబర్ 307(1), 307(3) నందు మొత్తం భూమి 5.69న్నర ఎకరాలు ఉంది. వీరికి ముగ్గురు కుమారులు కాసన్న, కుల్లాయప్ప, ఇమామ్ సాబ్‌లు. ఉమ్మడి ఆస్తిని పై ముగ్గురు కుమారులు కొన్నేళ్ల కిందట 3.10 ఎకరాలు అమ్మేశారు. ఇది పోగా మిగిలిన భూమి 2.59న్నర ఎకరాలు ఉండాల్సి ఉంది ఉమ్మడిగా. అందులోనే ఓ 40 సెంట్లు కాలువ, రోడ్డుకు పోగా మిగిలేది 2.19న్నర ఎకరాలు. ఇందులోనే అసలు తిరకాసు దాగి ఉంది. మిగిలిన ఆ ఎకరాల భూమిలో 1.54 ఎకరాలు రక్త సంబంధీకులు , సొంత అన్నదమ్ములకు తెలియకుండా ఆ భూమిని తన పేరు మీదే రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. ఇది చాలదని అదనంగా మిగిలిన 65న్నర సెంట్ల భూమిని కూడా తన ఆధీనంలోనే ఉంచుకున్నాడు. ఇదంతా ఇంత ధైర్యంగా సొంత సంబంధీకులకే మోసం చేయడానికి గల కారణం ఆయన ప్రభుత్వ ఉద్యోగి కావడమే. ఇదే విషయంపై అన్నదమ్ములైన సొంత బాధితులు వారి కుటుంబ సభ్యులు ఏమి పాలు పోక కనిపించిన ఉన్నతాధికారుల వద్దకు కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. అయితే ఏ ఒక్కరు బాధితులకు అండగా న్యాయం వైపు నిలబడకపోగా జాలితో అయ్యో పాపం అని వారిని మరింత కృంగదీయడం ఇక్కడి మరో ఆశ్చర్యకరమైన విశేషం. ఉమ్మడి ఆస్తి విషయంలో ఇలా ఆ ఉద్యోగి అందరి కళ్ళు కప్పి తన పేరు మీద అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆ భూమి నుండి ఓ 30 సెంట్లు గోపాల్ అనే వ్యక్తికి అమ్మడంతో కుటుంబ బాధితులు మరింత అసహనానికి గురయ్యారని తెలిసింది. దీంతో ఏ ఉన్నతాధికారి తమకు న్యాయం చేస్తాడో తెలియని పరిస్థితిలో ఆ బాధితులు కాస్త తమకు అన్యాయం జరిగిందని "మేజర్ న్యూస్"ను ఆశ్రయించారు. అయితే ఇక్కడ మరో కొసమెరుపు ఏమిటంటే సబ్ డివిజన్ ఏ కానీ ఆ సర్వే నెంబర్ కు ఇన్నర్ సబ్ డివిజన్ 1ఎగా సృష్టించుకుని మరి రిజిస్ట్రేషన్ చేసుకోవడం అమ్మడం లాంటివి చేశాడు. ఇదే విషయంపై బాధిత అన్నదమ్ములు వారి కుటుంబ సభ్యులు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి ని కలవడం కూడా జరిగిందనీ తెలుస్తోంది. ఇంత చేసినా ఆ హుస్సేనప్ప ఎవరో కాదు కాశన్న కుమారుడే. అది కూడా అత్యున్నతమైన కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ అధికారిగా ఈయన పని చేస్తున్నారని తెలిసింది. ఆ సమగ్ర సమాచారాన్ని ఆయన చేత బాధిత రక్త బంధువుల ఫోటోలతో పాటు ఈయన ఫోటోను కూడా మరింత సమాచారంతో **"మేజర్ న్యూస్"** మరో కథనంలో వివరించే ప్రయత్నం చేస్తుంది.



**బుడ్డా ఖాసిమ్ వంశవృక్షం**



**ఆ అధికారి చేసిన మోసాన్ని రాష్ట్ర పన్నుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లేఖ ద్వారా బాధితుల కన్నీటి విన్నపాలు ఇలా**



**స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిఐజి కి బాధితులు విన్నవించిన విన్నపం**

# శివాలయంలో ప్రత్యేక పూజలు

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :** పెద్దవడుగూరు గ్రామంలోని ఉమామహేశ్వర స్వామి ఆలయంలో మాఘమాసం మొదటి సోమవారం సందర్భంగా శివమాల దారుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలోని విగ్రహానికి వివిధ రకాల పూలమాలతో అలంకరించి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ పవిత్రంగా మాఘ మాసం పూజలు నిర్వహిస్తే పాపాలను తొలగించే మాంసం అని అర్థం ఇది విష్ణువు సూర్యుడు శివుడికి అత్యంత ప్రీతికర మైనదని శివుడికి అభిషేకం చేయడం వల్ల కష్టాలు తొలగి శుభాలు కలుగుతాయని ఈ మాసంలో సూర్యోదయానికి ముందే నది స్నానం లేదా భావిస్నానం చేయడం చాలా పుణ్యప్రదం అని తెలియజేశారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను భక్తాదులకు అందజేశారు.



# మతిస్థిమితం లేని వ్యక్తి బావిలోపడి మృతి

కుందుర్పి( మేజర్ న్యూస్) మండలపరిధిలోని బెస్తరపల్లి గ్రామంలో మతిస్థిమితం లేని వడ్డేరవి (32) బావిలో పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బెస్తరపల్లి గ్రామానికి చెందిన అక్కమ్మ,గోవిందప్పల కుమారుడు రవి మతిస్థిమితం లేనందున అప్పుడప్పుడు బయటికి వెళ్లి వారం రోజుల తర్వాత తిరిగి వచ్చేవాడు. అందులో భాగంగానే గత నాలుగు రోజుల క్రితం రవి కనబడకపోవడంతో గతంలో లాగే తిరిగి వస్తాడని కుటుంబ సభ్యులు భావించారు.అయితే సోమ వారం గ్రామసమీపంలోని ఓబావిలో రవి శవమైతేలినట్లు సోమవారం గుర్తించారు.తల్లి అక్కమ్మ ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై మహేష్ కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అత్యంత వైభవంగా వేమన జయంతోత్సవాలు

-రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా మొదటిసారి వేమనజ యంతి వేడుకలు
- తరలివచ్చిన ప్రజలు.. విద్యార్థులు
- ఎమ్మెల్యే కందికుంట ఆధ్వర్యంలో అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన వేమన ఆలయం
- పాల్గొన్న ప్రజలకు విరివిగా అన్నదాన కార్యక్రమం



**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** విశ్వకవి యోగివేమన జయంతి ఉత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయడంపై.. సోమవారం వేమన జయంతిని పురస్కరిం చుకొని కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో గత పది రోజులుగా వేమన ఆలయం ను అత్యంత సుందరంగా తీర్చిది ద్దారు. వేమన జయంతి కార్యక్రమానికి రాష్ట్రమంత్రి సవితమ్మ, హిందూ పురం పార్లమెంటు సభ్యులు బికె పార్థసారథి, ఎమ్మె ల్యేలు కాల్వ శ్రీనివాసులు, సురేంద్ర బాబు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యా. ఈ సందర్భంగా ముఖ్య అతిథిలా రాక సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఘన స్వాగతం పలకారు. ఆపై ఆలయంలో వేమన సమాధిని ముఖ్య అతిథులు దర్శించుకోవడం జరిగింది. కటాలపల్లి గొల్లపల్లి నుంచి వేమన ఆలయం వరకు వందలాది మంది విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. వారి తోపాటు చెక్కభజన బృంద కళాకారులు, డప్పు వాయిద్యాల మధ్య కార్యక్రమం అత్యంత వైభవంగా కొనసాగింది. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో కదిరి ప్రాంతంలో టూరిజం హబ్ ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతుండగా.. అందులో భాగంగానే వేమన జయంతిని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎమ్మెల్యే ఏర్పాట్లను గావించడం జరిగింది. ఏర్పాట్ల వచ్చిన అతిథులను చూసి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పై ప్రశంసలు కురిపిం చారు. అలాగే సమావేశంలో భవిష్యత్తులో గాండ్లపెంట మండలాన్ని కటారుపల్లి యోగి వేమన మండలం గా ప్రకటించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంపై మండల వాసుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ వేడుకలకు దాదాపు కదిరి ప్రాంతంలోని మండలాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రజల రాకతో వేమన ఆలయం కిటకిటలాడింది. భక్తులు, ప్రజలకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగానే ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మండల నాయకులకు మెమెంటోలు అందజేసి, దృశ్యాలువ కప్పి ఘనంగా సన్మానించారు. కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి ఆధ్వర్యంలో వేమన జయంతి ఉత్సవాలలో కదిరి పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి, తోపాటు పలువురు సిఐలు ఎసచవతీతీచలు బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ వెంకట రత్నం, తహశీల్దార్ బాబురావు, ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీపీ గజ్జల సోమశేఖర్ రెడ్డి, జనసేన ఇంచార్జ్ భైరవ ప్రసాద్, సీనియర్ నాయకులు, బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్ మంచి శివశంకర్, స్వచ్ఛ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, కదిరి మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదన్నిసా, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, కదిరి ఆర్టీవో వివిఎస్ శర్మ, మండల కన్వీనర్లు గొడ్డువెలగల ప్రసాద్, మేడ శంకర్, రాజశేఖర్, శ్రీరాముల నాయుడు,సింగల్ విండో అధ్యక్షుడు రామాంజనేయులు రెడ్డి, సర్పంచులు సిద్దార్థ రెడ్డి, చంద్రశేఖర్ ,వేణుగోపాల్ రెడ్డి, నరసింహులు (చిన్నోడు),దాసి రెడ్డి,డీలర్ కేశవరెడ్డి, హేమంత్ రెడ్డి, బిజెపి కేశవరెడ్డి ,ఐ టిడిపి మండల కన్వీనర్ సూర్యశేఖర్ రెడ్డి ,కో కన్వీనర్ నాగరాజు, బోర్ వెల్స్ రవి, దొనకొండ ఆనంద్, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, ప్రజలు, భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.











## పోలీసు శాఖలో సస్పెన్షన్ వేటు

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** విధి నిర్వహణలో అలసత్వం వహించిన, ప్రస్తుతం అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పుట్టపర్తి అర్బన్ సీఐ శివాంజనేయులు, తనకల్లు ఎస్.ఐ గోపి, హెడ్ కానిస్టేబుల్ రామాంజనేయులును సస్పెండ్ చేస్తూ ఎస్పీ సతీష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. శాంతిభద్రతల పర్యవేక్షణలో ఎంతో కఠినంగా వ్యవహరిస్తున్న ఎస్పీ సతీష్ కుమార్ ప్రజలను ఇబ్బందులకు గురిచేసినా ,అవినీతి ఆరోపణలు వచ్చినా, అలసత్వం వహించిన కఠిన చర్యలు తీసుకోవడంలో ఏమాత్రం వెనుకాడడం లేదు. పోలీసుల పట్ల ప్రజల్లో మరింత నమ్మకం పెరిగేలా, స్టేషన్ మెట్లేక్కితే బాధితులకు న్యాయం జరుగుతుందన్న భరోసా కల్పించేలా ఎస్పి వ్యవహరిస్తున్న తీరును పలువురు ప్రశంసిస్తున్నారు.

## మంత్రి సవితమ్మ, ఎంపీ బి.కే. పార్థసారథిలను సన్మానించిన ఎమ్మెల్యే కందికుంట





**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** మండలంలోని కటారుపల్లి గ్రామంలో వేమన జయంతి ఉత్సవాలలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి సవితమ్మ, హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె పార్థసారథి, ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, సురేంద్రబాబు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ముఖ్యఅతిథులను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ విశ్వ కవి యోగివేమన చిత్రపటాలను బహుకరించి, దుశ్యాలువ కప్పి సన్మానించడం జరిగింది. ప్రతిగా మంత్రి ,ఎంపీలు కలిసి కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కు దుశ్యాలువ సన్మానించడం జరిగింది. యోగి వేమన జయంతో త్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారని.. ఏర్పాట్లు చాలా అద్భుతంగా ఉన్నాయంటూ మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు కొనియాడుతూ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ను ప్రశంసలతో ముంచెత్తారు.

# ఏ.ఆర్ సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

### ఎస్పీ ఆదేశాలతో బైయాన్యువల్ హెల్త్ చెకప్



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** జిల్లా పోలీస్ శాఖలో మొబలైజేషన్ కార్యక్రమంలో భాగంగా, ఏ.ఆర్ (ఆర్మ్డ్ రిజర్వ్) సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు జిల్లా ఎస్పీ జగదీష్, ఆదేశాల మేరకు ఈరోజు అనంతపురం పోలీస్ యూనిట్ ఆసుపత్రిలో బైయాన్యువల్ హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఏ.ఆర్ సిబ్బందికి రెండు రోజుల పాటు ఈ ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సాధారణ వైద్య పరీక్షలతో పాటు కంటి పరీక్షలు, రక్తపోటు (బీపీ), ఈసీజీ తదితర కీలక వైద్య పరీక్షలను జిల్లా సర్వజన ఆసుపత్రి వైద్యులు నిర్వహించారు. పరీక్షల అనంతరం సిబ్బందికి అవసరమైన ఆరోగ్య సూచనలు, జాగ్రత్తలపై వైద్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే విధుల్లో సమర్థవంతంగా సేవలు అందించగలరని పేర్కొన్నారు. అందుకే సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడేందుకు జిల్లా ఎస్పీ గారు ఇలాంటి హెల్త్ చెకప్ కార్యక్రమాలను ప్రాధాన్యతతో అమలు చేయిస్తున్నారని తెలిపారు.

ఎస్పీ గారి ఆదేశాలతో క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంపై ఏ.ఆర్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ, తమ ఆరోగ్యంపై జిల్లా పోలీస్ యంత్రాంగం చూపుతున్న శ్రద్ధకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్.ఐలు పవన్ కుమార్, రాముడు, సి.ఐలు వలీబాషా, రాగిరి రామయ్య, పోలీసు అధికారుల సంఘం అడ్హాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, ఆర్.ఎస్.ఐలు జాఫర్, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, బాబ్జాన్, రమేష్ నాయక్, మగ్బుల్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి 50,000 ఆర్థిక సహాయం చేసిన... జీకే కృష్ణమూర్తి

**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** లక్ష్మీనరసింహస్వామి నూతన ఆలయ నిర్మాణానికి ప్రముఖ పారిశ్రామికవేత్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నియోజకవర్గ ప్రజల ఆదర్శకుడు జీకే కృష్ణమూర్తి 50 వేల రూపాయలు ఆలయ ఆర్థిక చేయూతన అందించారు. ఈ సందర్భంగా జీకే కృష్ణమూర్తి మాట్లాడుతూ. నియోజకవర్గ ప్రజలు, యోగక్షేమాలతో పాటు ప్రతి గ్రామాలలో నూతన ఆలయ నిర్మాణాలకు గత ఎన్నో సంవత్సరాల నుండి సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. నియోజకవర్గంలో ప్రజలు నాపై నమ్మకం ఉంచి వారి సమస్యలను నా దృష్టికి తీసుకురావడం, భగవంతుని దయవల్ల నాకు తోచిన ఆర్థిక సాయం అందించడంలో నాకు ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత సేవా



కార్యక్రమాలు చేపట్టేందుకు శక్తివంచనీయ లేకుండా కృషి చేస్తానన్నారు. అనంతరం కంబదూరు మండలం, ఓబగానపల్లి గ్రామంలో లక్ష్మీనరసింహస్వామి నూతన ఆలయ నిర్మాణానికి 50వేల రూపాయలు మాజీ సింగల్ విండో అధ్యక్షులు బాబు రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి రామాంజనేయులు, బాబు రెడ్డి, దొడగట్ట సూరి, ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ శానిటేషన్ ఆటోలను జెండా ఊపి ప్రారంభించిన ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ..

8 గ్రామ పంచాయతీలకు ఈ-ఆటోలు అందజేత..

ఈ-ఆటోల ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా చేపట్టాలి..

ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ..




**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్.** స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా 8 ఎలక్ట్రికల్ శానిటేషన్ ఆటోలు జిల్లాకు రాగా, అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం వద్ద సోమవారం జిల్లా పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ శానిటేషన్ ఆటోలను ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా అందజేసిన ఎలక్ట్రికల్ శానిటేషన్ ఆటోలను ఉపయోగించుకుని ఆయా గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా చేపట్టాలన్నారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించాలన్నారు. జిల్లాలోని బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామ పంచాయతీకి, డి.హీరేహాల్ మండలం మురడి, అనంతపురం రూరల్ మండలం ప్రసన్నాయనపల్లి, కుందుర్పి, పుట్లూరు పంచాయతీలకు, నార్పల మండలం బొందలవాడ, శెట్టూరు మండలం ములకలేడు, కూడేరు మండలం కొర్రకోడు గ్రామ పంచాయతీలకు ఈ-ఆటోలు అందజేయడం జరిగిందని డిపిఓ తెలిపారు. త్వరలో జిల్లాకు మరో 100 ఈ-ఆటోలు రావడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు కలెక్టరేట్ లోని ఎనచవతీతీచసి భవనం వద్ద క్యాంటీన్ ని ఇంచార్జి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజునాయుడు, జడ్పి సిఈఓ శివశంకర్, ఆర్డబ్ల్యుఎస్ ఎసచవతీతీచ సురేష్, పంచాయతీ సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా వెంకటరమణయ్య

**- రేపు బాధ్యతలు స్వీకరణ**
**- కొత్త కమిషనర్ రాకతో అవినీతి అక్రమాలకు చెక్ పడేనా?**



శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం మునిసిపల్ కమిషనర్ గా ఎట్టకేలకు వెంకట రమణయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ధర్మవరం మున్సిపాలిటీ యంత్రాంగం తమ బాధ్యతలన్నీ మరిచి అవినీతి అక్రమాల వైపు పూర్తిగా దృష్టి పెట్టినట్లు స్పష్టంగా తెలుస్తోంది. మున్సిపాలిటీలోని ప్రతి శాఖ అవినీతి అక్రమాలలో మునిగితేలుతోంది. పట్టణ ప్రజలు ఏ పనికి వెళ్లిన చేయి తడపందే పనులు జరగని పరిస్థితి ఇక్కడ నెలకొంది. చిన్న చిన్న పనులకు సైతం అమ్మమ్యాలు తడపందే పనులు జరగలేదనడంలో ఎటువంటి అతిశయోక్తిలేదు.

**సమస్యల పరిష్కారంలో అడుగడుగునా నిర్లక్ష్యమే....**

మున్సిపల్ కార్యాలయంలో సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలకు అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఇక్కడ లేకపోలేదు. పనుల కోసం వచ్చే ప్రజలు ఏ అధికారి, కింది స్థాయి ఉద్యోగులు ఎవరెవరు ఎక్కడెక్కడ ఏ ఏ టీకేఫ్, హోటళ్లలో ఉంటారో తెలుసుకుని అక్కడికి వెళ్లి వారు అడిగింది ఇచ్చుకొని పనులు చేయించుకోవాల్సిన దుస్థితి



ధర్మవరం మున్సిపాలిటీలో నెలకొంది.

**పేరుకుపోయిన చెత్తాచెదారం..**

ప్రస్తుతం ఇంచార్జ్ కమిషనర్గా వ్యవహరిస్తున్న సాయి కృష్ణ మృదు స్వభావి, భయస్తుడు కావడంతో కిందిస్థాయి సిబ్బంది అదే అదునుగా భావించి మునిసిపాలిటీకి పని దొంగలుగా మారినట్లు ఆ శాఖ వర్గాలు పేర్కొన్న విశేషం. దీంతో భారీ ఎత్తున ఇంటి,కుళాయి పన్నులు కోట్ల లో పేరుకుపోయినట్లు తెలుస్తోంది. దీంతో నిధులు లేక ధర్మవరం మునిసిపాలిటీ ఆర్థికంగా వెంటిలేటర్ పై ఉన్నట్లు సమాచారం. వీటితోపాటు మున్సిపాలిటీలో ఏ వీధికి వెళ్ళిన ఏ కాలనీకి వెళ్లిన చెత్తాచెదారం పేరుకుపోయి అది కాస్త చెత్త వరంగా మారింది. వీటన్నిటికీ చెక్ పెట్టి అటు ఆర్థికపరంగా ఇటు మునిసిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత కొత్త మునిసిపల్ కమిషనర్ పై ఎంతైనా ఉంది.

# యోగి వేమన బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరం.

**ఎంపీడీవో సాయి మనోహర్.**

**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్** యోగివేమన బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో యోగివేమన జయంతి వేడుకలను కార్యాలయ అధికారులు, సిబ్బంది నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. తదుపరి ఎంపీడీవో సాయి మనోహర్ యోగివేమన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనం తరం వారు మాట్లాడుతూ యోగి వేమన తన పద్యాల ద్వారా సమానత్వం, సత్యం, నైతికత, మానవ విలువలు వంటి అంశాలను ప్రజలలో నాటిన మహనీయుడని అన్నారు. కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా సమాజ సంస్కరణకు తన సాహిత్యాన్ని ఆయుధంగా మలిచిన యోగి వేమన బోధనలు నేటి సమాజానికి కూడా ఎంతో ప్రాసంగికమని పేర్కొన్నారు. యోగివేమన ఆదర్శాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి,



నిజాయితీతో కూడిన పరిపాలనకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి,. నభి డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటేష్, సర్పంచులు, సి వి ఏ పి సిబ్బంది, ఏపీవో, వి బి జి రామ్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, మండల జి ఎస్ డబ్ల్యూ ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా యోగి వేమన విగ్రహం ఆవిష్కరణ







**జ్యోతులతో ఊరిగింపు... అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**
**హాజరైన యంపి పార్థసారథి**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** విశ్వకవి యోగి వేమన విగ్రహ ఆవిష్కరణ అంగ రంగా వైభవంగా నిర్వహించడం జరిగింది. వేమన 374 జయంతి పురస్కరించుకొని 600 కేజీల కాంస్య విగ్రహాన్ని పట్టణం రెడ్డి కులస్తులు ఏర్పాటు చేయగా ఆవిష్కరణ కార్యక్రమం కనుల విందుగా నిర్వహించి పట్టణ వీధుల్లో పండగ వాతావరణం నెలకొల్పడం జరిగింది. కార్యక్రమంలో మండల వ్యాప్తంగా వచ్చి మహిళలు జ్యోతులతో ఊరిగింపుగా భాజ భజంత్రిలతో తరలిరాగ విచిత్ర వేషధారణలు యువకుల నృత్యాలు కేరింతలు పట్టణ వాసులను ఆకట్టుకున్నాయి. అనంతరం విగ్రహం వద్దకు వచ్చి విగ్రహ నికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేసి నివాళులర్పించారు. అనంతరం హిందూపూర్ యంపి పార్థసారథి కార్యక్రమంలో పాల్గొనగా ఆయనకు అశ్వర్థరెడ్డి గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం పార్థసారథి వేమన విగ్రహనికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించిన సమాజ శ్రేయస్సు వేమన పద్యాలు ఈ విధముగా ఉపయాగమో వివరిస్తూ ఆయనను కీర్తించారు. అలాగే రాప్తాడు మాజీ వై సీ పి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, చల్ల శ్రీలక్ష్మి రెడ్డి హాజరై విగ్రహానికి పూలమాలలు వేశారు. వీరిని రెడ్డి సంఘ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమానికి హాజరైన రెడ్డి కులస్తులకు అభిమానులకు భోజనలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యన్ ఆర్ ఐ శేషద్రి రెడ్డి, మాజీ సర్పంచ్ శివారెడ్డి, భాస్కర్ రెడ్డి, శంకర్ రెడ్డి, గంపల రమణారెడ్డి, వేణు గోపాలరెడ్డి, రాజారెడ్డి, వీరన్నారాయణరెడ్డి, అంజిరెడ్డి, వెంకట రెడ్డి, హరీష్ రెడ్డి, వెంకట రంగారెడ్డి, సమరసింహ రెడ్డితో పాటు జిల్లా వ్యాప్తంగా రెడ్డి కులస్తులు పాల్గొన్నారు.

# మార్చి 15 లోపు సొసైటీలో రుణాలు రెన్యువల్ చేయండి

**సహకార సొసైటీ ల బలోపేతమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**
**గొట్లూరు సింగల్ విండో చైర్మన్ మేకల రామాంజనేయులు**



**దర్మవరం రూరల్ మేజర్ న్యూస్** మార్చి 15 లోపు గొట్లూరు సొసైటీలో రుణాలు తీసు కున్న రైతులు వడ్డీ కట్టి రెన్యువల్ చేసుకోవాలని గొట్లూరు సింగల్ విండో చైర్మన్ మేకల రామాంజనేయులు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలో సహకార సంఘం కార్యాలయంలో సొసైటీ సిబ్బందితో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ రుణాలు తీసుకున్న ప్రతి రైతు ప్రభుత్వం ఇచ్చిన గడువులోపు రెన్యువల్ చేసుకుంటే ప్రభుత్వం నుంచి రైతులకు అందే రాయితీలు వర్తిస్తాయని వారు పేర్కొన్నారు. మార్చి31 పైన చెల్లించిన వారికి ఎటువంటి రాయితీలు వర్తించవని అన్నారు కావున ప్రతి రైతు సకాలంలో రుణాలను రెన్యువల్ చేసుకోవాలని కోరారు. సహకార వ్యవస్థను బలోపేతం చేయడం పైనే కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు సైతం అందజేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఈఓ నారాయణస్వామి నరసింహారెడ్డి వీరభద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులుగా జమీర్



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** శ్రీసత్య సాయి జిల్లా బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్య క్షులుగా ధర్మవరం పట్టణానికి చెందిన కృష్ణాపురం జమీర్ అహ్మద్ ఎంపికయ్యారు. బిజెపి నా అధ్యక్షులు డిఎం శేఖర్, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాదిక్ నుంచి ఆదేశాలందాయి. కృష్ణాపురం జమీర్ కూటం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైసీపీ కి బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. బిజెపిలో చేరిన తర్వాత పార్టీ అభివృద్ధి కోసం తమ వంతు పాత్ర పోషించారు. పార్టీకి చేసిన సేవకు గుర్తింపుగా కేకంగా మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్ష పదవి వరించింది. ఈ సందర్భంగా కృష్ణాపురం జమీర్ మాట్లాడుతూ బిజెపి అధిష్టానం పై నమ్మకంతో జిల్లా మైనార్టీ ఉపాధ్యక్ష పదవి కల్పించడం ఆనందంగా ఉందన్నారు. తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ కి, బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు జి.యం శేఖర్, మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాధిక్, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు. యోగివేమన -ఆర్డీవో



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్**యోగివేమన అందరికీ ఆదర్శప్రాయుడని ఆర్డీవో మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో యోగివేమన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో తో పాటు కార్యాలయ అధికారులు సిబ్బంది చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆర్ డి ఓ మాట్లాడుతూ విశ్వ కవిగా యోగి వేమనకు ప్రపంచ గుర్తింపు ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**తాసిల్దార్ కార్యాలయంలో యోగివేమన వేడుకలు**



పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో యోగివేమన వేడుకలు తాసిల్దార్ సురేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తాసిల్దారు, కార్యాలయ అధికారులు, సిబ్బంది, చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మార్వో మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి యునెస్కో విభాగం ప్రపంచ భాష గొప్పకవులలో యోగివేమనకు మంచి గుర్తింపు రావడం జరిగిందన్నారు. నేటి యువతీ యువకులు యోగివేమనను ఆదర్శంగా తీసుకోవాలని, వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రెవిన్యూ క్లినిక్‌లో ఫిర్యాదుల వెల్లువ

**- పరిష్కార దిశలో ఆర్టీవో మహేష్ ప్రత్యేక కృషి**

**ధర్మవరంరూరల్ మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో నిర్వహించిన రెవిన్యూ క్లినిక్ కు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ధర్మవరం రెవెన్యూ డివిజన్ వ్యాప్తంగా సోమవారం ఆర్డీవో మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. డివిజన్లోని ధర్మవరం బత్తలపల్లి తాడిమర్రి ముదిగుబ్బ సికేపల్లి రామగిరి కనగానపల్లి మండలాలకు చెందిన ప్రజలు తమ సమస్యలపై వినతులు సమర్పించారు. ప్రధానంగా భూ సమస్యలు, పింఛన్లు తదితర వాటిపై వినతి పత్రాలు సమర్పించారు. మండలాల వారీగా అధికారులు తమ పరిధిలోని సమస్యలను కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించగా మరి కన్ని సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తామని ఆర్డీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం తహసిల్దార్ సురేష్ బాబు, వీఆర్వో రవిశేఖర్ రెడ్డి తో పాటు వివిధ మండలాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



## ఇంటి పట్టాల పంపిణీపై నాయకులు అధికారులతో సమీక్షా సమావేశం



**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 19:** మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి మరియు తాసిల్దార్ లక్ష్మీ నరసింహ, ఎంపీడీవో రామారావు నేతృత్వంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు మరియు కూటమి నాయకుల సమన్వయంతో ఈ నెల 23న మంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా స్థానిక శాసనసభ్యులు, తెదేపా జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు మరియు రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రం నందు పదివేల ఇంటి పట్టా పంపిణీ కార్యక్రమం జరుగుతున్న విషయం తెలిసిందే. అందుకు సంబంధించిన విషయంపై సోమవారం అధికారులు మరియు కూటమి నాయకుల తో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని వారు పేర్కొన్నారు. అలానే మండలంలో 2 వేలు పైచిలుకు ఇంటి పట్టాలు పంపిణీకి సర్వం సిద్ధం చేసుకున్నట్లు అధికారులు స్థానిక మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి సమక్షంలో నాయకులకు అధికారులకు తెలియజేశారు. ఈ నేపథ్యంలో మండలంలోని ప్రతి లబ్ధిదారులు తప్పకుండా ఇంటి పట్టా పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అధికారులు కూటమి నాయకుల సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డు



**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** మండలంలోని కటా రుపల్లిలో నిర్వహించిన విశ్వ కవి ప్రజా కవి యోగివేమన జయంతోత్సవాలు 2026 పురస్కరించుకొని.. నిర్వహించిన కార్యక్రమంలో ఒకే వేదిక నుంచి ఒకేసారి వేలాది మంది ఒకే ప్రాంతంలో ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధుల సమక్షంలో యోగివేమన పద్యాలు ఆలపించి రికార్డు సృష్టించారు. దీన్ని గుర్తిస్తూ ఏషియన్ బుక్ అఫ్ రికార్డులో యోగివేమనకు స్థానం కల్పిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటించి ఇందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ కు అందజేశారు. ఏషియన్ బుక్ అఫ్ రికార్డు సాధించినందుకు ప్రజలు తమ హర్షాన్ని వ్యక్తపరిచారు.

## వంద సంవత్సరాల కల నెరవేర్చిన మంత్రి సవిత

### – మంత్రి సవితకు ధన్యవాదాలు తెలిపిన సోమందేపల్లి ప్రజలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండల కేంద్రంలో చెరువు కట్ట పై ఉన్న గంగమ్మ స్వామి దేవాలయం అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. గత వంద సంవత్సరాలుగా సరైన అభివృద్ధికి నోచుకోని ఈ ఆలయానికి వెళ్లే మార్గంలో కల్వర్టు, సీసీ రోడ్డు నిర్మాణం పూర్తిచేసి మంత్రి సవిత ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారం లోకి వస్తే ఆలయ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చిన మంత్రి సవిత.. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.25 లక్షల నిధులు మంజూరు చేసి కల్వర్టు, సీసీ రోడ్డు, ఆలయ అభివృద్ధి పనులను పూర్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామ స్తులు, భక్తాదులు మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా అభినందించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి గా అమలు చేస్తున్నాం. రూ.25 లక్షలతో గంగమ్మ దేవాలయానికి సంబంధించిన కల్వర్టు, సీసీ రోడ్డు పనులను పూర్తి చేసి ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉంది. కేవలం 18 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించు కోలేక వైసీపీ నాయకులు చౌకబారు విమర్శలు చేస్తున్నారు. వారి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. వైసీపీ తీరు మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో గుండు సున్నాకే పరిమితం కావాల్సి వస్తుంది" అనివ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, గంగమ్మ స్వామి దేవాలయ భక్తాదులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేమన పద్యాల పఠనంతో విద్యార్థుల్లో విలువలు

### పోలీస్ రక్షక్ స్కూల్ విద్యార్థులకు జిల్లా ఎస్పీ అభినందనలు



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** వేమన తత్వబోధలతో విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలన్న లక్ష్యంతో నిర్వహించిన వేమన పద్య పోటీలలో ప్రతిభ కనబరిచిన పోలీస్ రక్షక్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు జిల్లా ఎస్పీ జగదీష్, హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

అనంతపురం వేమన ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వేమన పద్య పోటీలలో భాగంగా, ఈరోజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్?లోని పోలీస్ రక్షక్ ప్రైమరీ స్కూల్?లో ప్రత్యేకంగా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో చిన్నారులు వేమన పద్యాలను స్పష్టంగా, భావపూర్వకంగా వినిపించి అందరి ప్రశంసలు పొందారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా ఎస్పీ గారు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "వేమన పద్యాలు నేటి తరం విద్యార్థులకు కేవలం సాహిత్యమే కాదు, జీవన విధానానికి మార్గదర్శకాలు. చిన్న వయసులోనే ఇలాంటి పోటీల ద్వారా విలువలు నేర్పడం ఎంతో అవసరం" అని తెలిపారు. అలాగే, పోలీస్ రక్షక్ ప్రైమరీ స్కూల్?లో విద్యార్థులను సుసంస్కృతులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల కృషిని జిల్లా ఎస్పీ ప్రశంసించారు. విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ కలగలిసిన బోధన వల్లే ఇలాంటి విజయాలు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సాహిత్య ఆసక్తిని పెంచడమే కాకుండా, వేమన బోధించిన సమానత్వం, నీతి, మానవత్వం వంటి విలువలను భవిష్యత్ తరాలకు చేరువ చేసిన కార్యక్రమంగా నిలిచింది.

## భారీ బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



**మడకశిర మేజర్ న్యూస్:** ఈ నెల 23 వ తేదీన స్థానిక పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించే భారీ బహిరంగ సభ ఏర్పాట్ల ను సోమవారం తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పరిశీలించారు. మంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా 10 పదివేల ఇళ్ల పట్టాల పంపిణీ అదేవిధంగా 100 స్మశాన వాటిక ఆ గ్రామాలకు అంకితం చేయడం వంటి బృహత్తర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జ్ మంత్రులు, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ హాజరు అవుతారన్నారు. కావున ఈ భారీ బహిరంగ సభకు కూటమి నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సూచించారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి గా వ క్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, రాష్ట్ర మైనారిటీ డైరెక్టర్ భక్త సాబ్, మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, కన్వీనర్లు నాగరాజు, నాగరాజు, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, కౌన్సిలర్లు ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు, శ్రీనాథ్, జయరాం, వెంకటేష్, శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

## భూసేకరణ చేయకండి మా భూములు ఇవ్వము...

**లేపాక్షి మేజర్ న్యూస్ :-** ప్రభుత్వం భూసేకరణ పేరుతో కొండూరు గ్రామంలో భూముల సేకరిస్తుంది 2013 భూ సేకరణ చట్టం ప్రకారం, రైతులకు వ్యక్తిగతంగా నోటీసులు అందించాలని , గ్రామ సభలు నిర్వహించి ప్రజాభిప్రాయాన్ని సేకరించిన తరువాత భూసేకరణ ప్రక్రియ ప్రారంభించాలని , రైతు సంఘం నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో కొందరు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## కలెక్టరేట్‌లో రెవెన్యూ, సర్వే ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు..

### రెవెన్యూ మరియు సర్వే ఉద్యోగులు మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి.

### ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ..



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్..** ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ప్రత్యేక చొరవ తీసుకుని అనంతపురం కలెక్టరేట్ లో రెవెన్యూ మరియు సర్వే శాఖల ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయించారు. సోమవారం రెవెన్యూ మరియు సర్వే శాఖల ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపునకు సంబంధించిన ఏర్పాట్లను ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆరచవతీతీచ ఏ.మలోల, తదితరులు మెడికల్ చెకప్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మూడు రోజులపాటు కలెక్టరేట్ లో నిర్వహించే మెడికల్ క్యాంపును రెవెన్యూ మరియు సర్వే ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. రెవెన్యూ మరియు సర్వే ఉద్యోగులకు ఈరోజు రక్తపరీక్షలు, అన్ని రకాల ఎకో, 3డి ఎకో, థైరాయిడ్, తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రాథమిక స్థాయిలో వచ్చే వ్యాధి నిర్ధారణను స్పెషలిస్ట్ డాక్టర్లలతో చేయించడం జరుగుతుందన్నారు. ఈనెల 20, 21వ తేదీలలో కూడా నిర్వహించే మెడికల్ క్యాంపును ఉపయోగించుకోవాలన్నారు. మెడికల్ క్యాంపులో ఈరోజు రెవెన్యూ క్లినిక్ లకు హాజరైన దాదాపు 200 మందికి పైగా రెవెన్యూ మరియు సర్వే ఉద్యోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచచవతీతీచ డా.ఈబి.దేవి, అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, కలెక్టరేట్ సెక్షన్ ల సూపరింటెండెంట్లు వసంతలత, రియాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిస్తే చూస్తూ ఊరుకోను : ఉషశ్రీ చరణ్



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గంలో మంత్రి సవిత సోషల్ మీడియా లో అసభ్యకర పోస్టులు పెట్టిస్తోందని ఇలానే కొనసాగిస్తే చూస్తూ ఊరుకునేది లేదని వైసీపీ జిల్లా అధ్యక్షురాలు మండిపడ్డారు. సోమవారం పుట్టపర్తి ఎస్పీ కార్యాలయంలో సోషల్ మీడియాలో వస్తున్న పోస్టులకు సంబంధించి ఆమె ఎస్పీ సతీష్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మంత్రి సవిత కొందరు సోషల్ మీడియా కార్యకర్తలను పెంచి పోషిస్తూ తప్పుడు పోస్టులు పెట్టిస్తోందని మండిపడ్డారు. పెనుకొండ నియోజకవర్గంలో వైసిపి గ్రాఫ్ అమాంతం పెరుగుతుండడాన్ని మంత్రి ఓర్చుకోలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కన్నతల్లిని బాగా చూసుకోకపోవడంతో మంత్రి సవిత పై ఆమె తల్లి కేసు పెట్టిందన్నారు. ఆస్తుల వాటాకు సంబంధించి సొంత వదిన కూడా మంత్రి సవిత పై గృహహింస కేసు పెట్టిందని తెలిపారు. మహిళల సంక్షేమానికి మాజీ ముఖ్యమంత్రి జగన్ ఎంతో కృషి చేస్తే సంక్షేమ పథకాల ద్వారా డబ్బులు తీసుకుని మహిళలు మందు గంజాయికి బానిసలు అయ్యారని మంత్రి సవిత పేర్కొనడం సిగ్గుచేటు అన్నారు. కుట్టు మిషన్లు పంపిణీ చేస్తానని మాట ఇచ్చి నియోజకవర్గంలో ఎందరు మహిళలకు వాటిని అందజేశావో తెలియజేయాలన్నారు. మంత్రి సవిత మాటలు విని సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నవారు జాగ్రత్తగా ఉండాలని వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆమె నియోజకవర్గాన్ని వదిలి వెళ్ళిపోతే మీ పరిస్థితి ఏంటో ఊహించుకోవాలన్నారు. మహిళల గురించి గానీ మాజీ ముఖ్యమంత్రి జగన్ తల్లి చెల్లి గురించి పోస్టులు పెడితే ప్రెస్ మీట్ పెట్టి నీ బండారం బయట పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. సోషల్ మీడియా పోస్టులకు సంబంధించి ఎస్పీకి ఫిర్యాదు చేశానని త్వరలోనే ఇటువంటి పోస్టులు పెట్టే వారిని కోర్టుకు ఈడుస్తానన్నారు.

# సమాజానికి స్ఫూర్తి ప్రదాత యోగి వేమన

**విగ్రహం ఆవిష్కరించిన మంత్రి సవితమ్మ**
**మంత్రికి ఘనంగా స్వాగతం పలికిన రెడ్డి సోదరులు**





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** సమాజానికి స్ఫూర్తిని ప్రసాదించిన మహోన్నతమైన వ్యక్తి యోగి వేమన అని రాష్ట్ర బిసి సంక్షేమ జోళి చేనేత శాఖ మంత్రి సవితమ్మ అన్నారు. పట్టణంలో వేమన 374 జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన యోగి వేమన కాంస్య విగ్రహా ఆవిష్కరణ ఇచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెదేపా శ్రేణులు గజమాలతో స్వాగతం పలకగా రెడ్డి సోదరులు పూల మాలలతో భజ భజంత్రిలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా రెబన్ కట్ చేసి విగ్రహం ఆవిష్కరణ చేసారు. అలాగే వేమన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగి వేమన తన తత్వలతో బోధిస్తు ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని కొనియాడారు. తన పద్యాలు ద్వారా సత్యం సమానత్వం మానవత్వం వంటి విలువలు ప్రపంచనికి అందించి కుల మత వర్ణ బేధాలు లేకుండా సామజిక సామర్థ్యాన్ని అందిచడమే వేమన తత్వం అని ఆమె పేర్కొన్నారు. ప్రతి తల్లీ తండ్రులు వేమన శతకాలకు పిల్లల చేత చవింస్తే వారి జీవితం ఆదర్శవంతంగా ఉంటుంది అన్నారు. వేమన తన కవితాలతో ప్రపంచానికి తెలియ పరిచి విశ్వ కవిగా అవతరించారాని అయన మనందరి ఆదర్శంగా నిలిచారాని ఆమె తెలిపారు. అడిగిన వెంటనే అధికారులకు చొప్పి స్థలం కేటాయించి రెడ్డి సోదరుల 10సంవత్సరాల కళను సర్ధాకం చేసిన గొప్ప వ్యక్తి మంత్రి సవితమ్మ అని రెడ్డి సోదర్లు కొనియాడుతూ ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ బాల కృష్ణ చౌదరి, మండల ప్రధాన కార్యదర్శి అశ్వార్థరెడ్డి, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్, కార్యదర్శి నరేష్ కుమార్, సర్పంచ్ సరోజ నాగే నాయక్, సింగిల్ విండో అధ్యక్షులు బెల్లలా చెరువు చంద్ర, నిమ్మల శ్రీధర్, మాజీ కన్వినర్ రాజారెడ్డి, ఉపాధ్యక్షుల సుధాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, ఉమర్ ఖాన్, మనోహర్, వేణు గోపాల్, మార్కెట్ యార్డ్ వైస్ చెర్మన్, తిరుపాల్, షమ్మర్ హరిష్ రెడ్డి, రాజారెడ్డి, కక్కల రఘునాథ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఉత్తమరెడ్డి, నీడి మామిడి, బొబ్బిలి రామమోహన్, లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## మహిళలు,
# చిన్నారుల భద్రతే ధ్యేయం

**జిల్లా ఎస్పీ కీలక ఆదేశాలు!!**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** జిల్లాలో మహిళలు, చిన్నారుల భద్రతను మరింత పటిష్టం చేయాలన్న లక్ష్యంతో జిల్లా ఎస్పీ జగదీష్, మహిళా పోలీసు అధికారులు,తో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి పలు కీలక సూచనలు, మార్గదర్శకాలను జారీ చేశారు.మహిళల సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి పరిష్కరించాలంటే గ్రామస్థాయిలో మహిళా పోలీసులు ప్రజల మధ్య చురుకుగా, బాధ్యతాయుతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఎస్పీ స్పష్టం చేశారు.

**విజిబుల్ మూవ్‌మెంట్ తప్పనిసరి**


ప్రతి మహిళా పోలీసు అధికారి తమ సచివాలయ పరిధిలోని ఇళ్లను ప్రతిరోజూ సందర్శిస్తూ, మహిళల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని ఆదేశించారు.
మహిళలతో నమ్మకం పెంపొందేలా ప్రతి ఒక్కరు తమను పేరుతో గుర్తించే స్థాయిలో పరిచయం పెంచుకోవాలని సూచించారు. తమ ఫోన్ నెంబర్?తో పాటు డయల్,100 / 112 వివరాలు మహిళలకు తెలియజేయడంతో పాటు, ముఖ్యమైన ఫోన్ నెంబర్లతో స్టిక్కర్లు ఇళ్ల ద్వారాలపై అంటించాలన్నారు.మహిళలపై వేధింపులు జరిగే ప్రాంతాలు, ఆకతాయిల బెడద ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి మ్యాపింగ్ చేయాలని తెలిపారు.స్కూల్?లు, కాలేజీలు, హాస్టళ్లు, దేవాలయాలు, మార్కెట్లు, మహిళలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షిం చాలన్నారు.గ్రామాల్లో వీధి లైట్ల ఏర్పాటుకు, మరమ్మతులకు సచివాలయ సిబ్బందితో కలిసి చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే "ఈ ప్రాంతం 24/7 పోలీసు, డ్రోన్ పర్యవేక్షణలో ఉంది" అనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.

**గోల్డెన్ రెస్పాన్స్ హ్యాండ్ హోల్డింగ్**

మహిళలు సమస్య తెలిపిన వెంటనే వారిని పోలీస్ స్టేషన్?కు పంపకుండా, స్వయంగా వెంట వెళ్లి ాానుకి వివరించాలని ఎస్పీ ఆదేశించారు.పోలీసుల కోసం ఎదురుచూడకుండా, మహిళా పోలీసులే ముందుగా బాధితుల వద్దకు చేరుకుని సమస్య పరిష్కారమవుతుందనే ఆత్మవిశ్వాసం కలిగించాలన్నారు.అవగాహన కార్యక్రమాలుడ్వాక్రా మహిళలు, మహిళా సంఘాల సమావేశాలకు తప్పనిసరిగా హాజరై అవగాహన కల్పించాలని తెలిపారు.మహిళలకు ఉన్న చట్టపరమైన హక్కులు, రక్షణ చట్టాలు, శక్తి యాప్ వినియోగంపై స్పష్టంగా వివరించాలన్నారు.శక్తి టీమ్ సభ్యులు, గ్రామ పోలీసులతో కలిసి రెగ్యులర్ మీటింగ్?లు నిర్వహించాలని సూచించారు.మహిళల భద్రతే లక్ష్యంగా ప్రజల మధ్య ఉండి చురుకుగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ జగదీష్,ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ప్రజల సమస్యలపై
# సత్వరమే చర్యలు చేపట్టాలి

**- జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ "ప్రజా సమస్యల పరి ష్కార వేదిక" కార్య క్రమం నిర్వహించారు. సోమవారం ఈ కార్యాక్రమా నికి 62, పిటీషన్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రతీ పిటీషనర్ సమస్యను లోతుగా విని పరిష్కారానికి ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో పాల్గొని జిల్లా ప్రజల నుండి వచ్చిన వివిధ ఫిర్యాదులను స్వీకరించారు. నడవలేని స్థితిలో ఉన్న వారి వద్దకు ఎస్పీ స్వయంగా వెళ్లి సమస్య అడిగి తెలుసుకుని ఫిర్యాదులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల ఫిర్యాదులు స్వీకరించి, సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి పి జి ఆర్ ఎస్ లో వచ్చిన సదరు సమస్యలపై త్వరితగతిన స్పందించి, నిర్ణీత గడువులోగా చట్ట పరమైన పరిష్కారం చూపాలని సూచించడం జరిగిందన్నారు. ప్రజల ఫిర్యాదులను పూర్తి స్థాయిలో విచారించి మొదటిసారే చట్ట పరిధిలో పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులు తమ సమస్యలను పరిష్కరిస్తారనే భరోసాను బాధితులకు కల్పించే విధంగా అర్జీల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. ఈరోజు జరిగిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక వివాదాలు, భూ సమస్యలు, ఇతర పలు వ్యక్తిగత మరియు సామాజిక సమస్యలపై వచ్చిన 62, ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఇందిర, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఎస్బి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సీ ఎస్టీ సెల్ సీఐ ఇస్మాయిల్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## సకాలంలో, పారదర్శకంగా
# ప్రజలకు రెవెన్యూ సేవలు అందాలి

**-మెరుగైన రెవెన్యూ సేవలే లక్ష్యం కావాలి**
**-జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్**




**కదిరి, మేజర్ న్యూస్:** ప్రజలకు అందించే రెవెన్యూ సేవలు సకాలంలో, పారదర్శకంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ రెవెన్యూ అధికా రులను ఆదేశిం చారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయ సమావేశ హాలులో కదిరి రెవెన్యూ డివిజన్ పరిధి లోని రెవెన్యూ అధికారులు, సిబ్బంది నిర్వహించిన సమీక్షా సమావేశంలో పీజీఆర్?ఎస్, రెవెన్యూ క్లినిక్స్, పట్టాదారు పాస్?పుస్తకాల పంపి ణీ, రెవెన్యూ రికార్డుల నిర్వహణ, రీ–సర్వే, జాయింట్ ఎల్పీఎంల అమలు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వే పూర్తయిన గ్రామాలలో ఫిబ్రవరి 2 నుంచి 9 వరకు చేపట్టనున్న నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీని పక్కగా నిర్వహించాలన్నారు. పౌర సరఫరాల నిత్యావసర వస్తువుల పంపిణీ, దీపం గ్యాస్ పథకం అమలు వంటి సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు సమర్థవంతంగా చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి దరఖాస్తును గడువులోగా పరిష్కరించి ప్రజలకు నమ్మకం కలిగించేలా పనిచేయాలని ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలలో సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సమా వేశంలో జేసి ఎం.మౌర్య భరద్వాజ్, ఆర్డీఓ వి వి ఎస్ శర్మ, సర్వే శాఖ ఏడి విజయశాంతి, వంశీకృష్ణ రెడ్డి, తాసిల్దార్, డిప్యూటీ తాసిల్దారులు, సర్వే, పౌర సరఫరాల శాఖ అధికారులు, వీఆ ర్వోలు, వీఆరచవతీతీచలు తదితరులు పాల్గొన్నారు.

## వేమన నీతి సూత్రాలు
# సమాజానికి అనుసరణీయం

**నగర మేయర్ మహమ్మద్ వసీం**



అనంతపురం, మేజర్ న్యూస్ వేమన నీతి సూత్రాలు సమాజానికి అనుసరణీయమని నగర మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు. యోగి వేమన జయంతిని పురస్కరించుకుని నగరంలోని యోగి వేమన విగ్రహానికి మేయర్ మహమ్మద్ వసీం పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమన ఎన్నో భోగ భాగ్యాలు అనుభవించి, అవి ఏవీ జీవిత సత్యాలు కాదని తన రచనలు ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తిత్వం కలిగిన వారని కొనియాడారు. తన రచనల ద్వారా గొప్ప తెలుగు తత్వవేత్త, కవిగా, ఆయన కవితలు తెలుగులో సరళమైన భాష, స్థానిక యాసలను ఉపయోగించడం ద్వారా ప్రతి ఒక్కరికీ దగ్గర అయ్యారన్నారు. వేమన పద్యాలు తెలియని తెలుగువారు ఉండరనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. ఆయన రచనల ద్వారా జీవితా సత్యాలను తెలుసుకుని భావితరాలకు అందించే ప్రయత్నం ప్రతి ఒక్కరూ చెయ్యాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు అనిల్ కుమార్ రెడ్డి, సైఫుల్లా బేగ్,శ్రీనివాసులు, వైసీపీ నాయకులు షేక్ జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ తూకాలు, కొలతలు - నిత్యం కల్తీలు..

**వినియోగదారుల జేబులకు చిల్లులు..**
**జాడ లేని అధికారులు..**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** పేద మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వం చౌక ధాన్యపు డిపోల ద్వారా ఉచితంగా బియ్యం అందిస్తుండగా పంపిణీదారులు తక్కువ తూకాలతో వినియోగదారులను అడ్డదిడ్డంగా దోచుకుంటున్నారు. వాటితోపాటు జిల్లాలోని పలు ప్రాంతాలలో కల పెట్రోలు బంకులలో నిత్యం కల్తీలు, తక్కువ కొలతలతో వాహనదారులను యతేచ్ఛగా దోపిడీ చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు కంటికి కూడా కనబడకపోవడం గమనార్హం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ద్వారా అందజేస్తున్న గ్యాస్ పంపిణీ లో సైతం తక్కువ తూకాలతో పాటు ఎక్కువ ధరలు వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నప్పటికీ అధికారులు వాటిపై కనీస దృష్టి సారించకపోవడంతో జిల్లాలోని పలు ప్రాంతాలలో వినియోగదారుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. శ్రీ సత్యసాయి జిల్లాలోని 32 మండలాల పరిధిలో పలుచోట్ల చౌక ధాన్యపు డిపోలలో బ్లూటూత్ ద్వారా స్కేల్ పద్ధతిలో బియ్యం తూకం వేసి ఇవ్వాల్సి ఉండగా, చాలా చోట్ల డీలర్లు డబ్బాలు పెట్టి తూకాలు వేసి వినియోగదారులకు బియ్యం సరఫరా చేస్తున్నారు. ప్రతి ఒక్క వినియోగదారుడు నుంచి బియ్యం పరిమాణాన్ని బట్టి కనీసం రెండు నుంచి నాలుగు కేజీల వరకు బియ్యంను డబ్బాల రూపంలో డీలర్లు దోచుకుంటుండగా వాటిపై మండల, డివిజన్, జిల్లాస్థాయి అధికారులు కనీసం దృష్టి సారించకపోవడం పట్ల అధికారుల తీరుపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మరి కొన్ని చోట్ల డీలర్లు వినియోగదారుల నుంచి ముందుగా వేలిముద్రలు తీసుకొని రెండు మూడు రోజుల తర్వాత బియ్యం పంపిణీ చేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. అదేవిధంగా జిల్లాలోని స్టాక్ పాయింట్ ల నుంచి బియ్యమును తూకాలు వేయకుండా లారీల లోకి లోడింగ్ చేస్తూ చౌక ధాన్యపు డిపోలకు సరఫరా చేస్తున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాలలో వినియోగదారులకు గ్యాస్ పంపిణీ చేసే ఏజెన్సీలు ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నట్టు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే వినియోగదారుల నుంచి 50 నుంచి వంద రూపాయలు వరకు వసూలు చేస్తుండగా, వాటిపై దృష్టి సారించాల్సిన అధికారులు గ్యాస్ ఏజెన్సీల తో కుమ్మక్కై నిమ్మకు నీరేత్తినట్టు ప్రవర్తిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా జిల్లాలోని వివిధ పెట్రోల్ బంకులలో పెట్రోల్ మరియు డీజిల్ కంపెనీలో తక్కువ కొలతలు వస్తున్నాయని వినియోగదారులు బాహటంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు వాటిపై దృష్టి సారించకపోవడం గమనార్హం. రెండు రోజుల క్రితం జిల్లాలోని గోరంట్లలో కల ఓ పెట్రోల్ బంకు నందు తక్కువ కొలతలు వస్తున్నాయంటూ వినియోగదారులు ఆందోళనకు దిగారు. ఎక్కడైనా వినియోగదారులు తక్కువ కొలతలపై ఆందోళనలకు దిగితే వాటిని తమకు అనుకూలంగా మలుచుకొని తమ జేబులు నింపుకొని వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని చౌక ధాన్యపు డిపోలతో పాటు, గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బంకులలో జరుగుతున్న దోపిడీపై జిల్లా స్థాయి అధికారి దృష్టి సాధించాలని వినియోగదారులు కోరుతున్నారు.

# ధర్మవరం పట్టణ స్వర్ణ వార్డుల మేనేజర్‌గా అశ్వర్థ నారాయణ

**- రేపు మునిసిపాలిటీలో బాధ్యతలు స్వీకరణ**



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం మునిసిపాలిటీ స్వర్ణ వార్డుల మేనేజర్ గా అశ్వర్థ నారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈయన కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో మేనేజర్ గా పనిచేస్తూ బదిలీపై ధర్మవరం మున్సిపాలిటీకి రానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ప్రస్తుతం ఉన్న గ్రామ సచివాలయాలను మార్చి స్వర్ణ వార్డు/ గ్రామంగా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం మున్సిపాలిటీలో ఉన్న కమిషనర్ మేనేజర్లకు పని భారం ఎక్కువగా ఉండటం వల్ల స్వర్ణ వార్డుల పనితీరుని పరిశీలించడానికి తగిన సమయం లేకపోవడంతో ప్రభుత్వం స్వర్ణ వార్డు కార్యాలయాల కోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసింది. ప్రతి మున్సిపాలిటీలోనూ స్వర్ణ వార్డుల తీరు తెన్నుల చెల్లించడం కోసం ప్రత్యేకంగా మేనేజర్, అసిస్టెంట్ కమిషనర్, సీనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 210 పోస్టులను కూడా మంజూరు చేసినట్లు మున్సిపాలిటీ వర్గాలు పేర్కొన్నాయి. దీంతో పట్టణంలోని స్వర్ణ వార్డులన్నీ ఈ శాఖ కిందికి వస్తాయి. స్వర్ణ వార్డులలో ఏమి జరిగినా ఎందుకు ఈ శాఖ పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ శాఖకు మేనేజర్ గా అశ్వర్థ నారాయణ పూర్తి బాధ్యతలు వహిస్తుండగా సీనియర్ అసిస్టెంట్గా ఆర్ ఐ శివ ఇన్చార్జిగా నియమించారు. ఇంకా అసిస్టెంట్ కమిషనర్ కంప్యూటర్ ఆపరేటర్ను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. స్వర్ణ వార్డులుగా మార్చిన సచివాలయాల్లో పలువురు సిబ్బంది పూర్తిగా నిర్లక్ష్యంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. విధులకు ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో కుడా తెలియని పరిస్థితి ఉంది. ప్రత్యేక శాఖ స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టి వార్డు ప్రజలకు అందుబాటులో ఉండేలా చేస్తూ వారి సమస్యల ను పరిష్కరిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించేలా మేనేజర్ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# గోల్డ్ లోన్ రెన్యువల్ విషయంలో బ్యాంకు వైఖరిపై కలెక్టర్‌కు వినతి

**తాడిమర్రి మేజర్ న్యూస్ :-** మండల కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్?బీఐ) శాఖలో గోల్డ్ లోన్ రెన్యువల్ ప్రక్రియపై ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తాడిమర్రి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రామ మోహన్ జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రామ మోహన్ మాట్లాడుతూ, తాడిమర్రి మండల కేంద్రంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో రైతులు, సామాన్య ప్రజలు ప్రతి సంవత్సరం గోల్డ్ లోన్ రెన్యువల్ చేసుకోవడానికి వెళ్తే, బ్యాంకు అధికారులు అసలు మొత్తం తో పాటు పూర్తి వడ్డీ చెల్లించినప్పుడే రెన్యువల్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గోల్డ్ లోన్లకు సంబంధించిన రెన్యువల్ విధానం ప్రజలకు అనుకూలంగా ఉండాల్సి ఉండగా, బ్యాంకు అధికారులు కఠినంగా వ్యవహరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ సమస్యపై ఇటీవల ఎస్?బీఐ బ్యాంకు మేనేజర్?ను కలిసినప్పుడు, “ఈ విషయంలో మా చేతిలో ఏమీ లేదు, కలెక్టర్ చే చెప్పించండి” అంటూ సమాధానం ఇచ్చినట్లు రామ మోహన్ తెలిపారు. దాంతో ప్రజల సమస్యను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్?ను ప్రత్యక్షంగా కలిసి వినతి పత్రం అందజేశామని చెప్పారు. గోల్డ్ లోన్లపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతులు, చిన్న వ్యాపారులు ఈ రెన్యువల్ సమస్య వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే బ్యాంకు అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి సమస్యను పరిష్కరించాలని కలెక్టర్?ను కోరారు. ప్రజలపై భారంగా మారిన ఈ విధానాన్ని సడలించి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రెన్యువల్ ప్రక్రియను అమలు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొని తమ సమస్యలను వివరించారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, ఈ అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు వారు తెలిపారు .



## శ్రీకృష్ణదేవరాయ' విగ్రహాన్ని అతి త్వరలో ప్రారంభిస్తాం

**బలిజ సంఘం నేతలు**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ బలిజ కులస్తులందరూ కూడా ఐక్యమత్యం తో ఉండాలని బలిజ సంఘం సభ్యులు రిటైర్డ్ ఎస్సై శ్రీరాములు, అచ్యుత లక్ష్మన్న తెలిపారు. పట్టణం లోని మాధవ నగర్ లో గల బలిజ కళ్యాణమడపం నందు బలిజ సంఘం సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎసచవతీతీచ శ్రీరాములు, అచ్యుత లక్ష్మన్న మాట్లాడుతూ.. ధర్మవరం మండలం పరిధిలోగల గొట్లూరు గ్రామంలోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటుపై బలిజ కులస్తులు చర్చించామన్నారు.. అనంతరం గొట్లూరు గ్రామంలోని ఆర్చ్ వద్ద నుండి గొట్లూరు గ్రామ బలిజ కులస్తులతో కలిసి ప్రారంభమైన ఈ ర్యాలీ విగ్రహం వరకు సాగింది.. గొట్లూరు గ్రామ ఆంజనేయ స్వామిని బలిజ కుటుంబ సభ్యులందరూ కలిసి దర్శించుకుని, దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బలిజల ఐక్యతతో గొట్లూరు శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఆవిష్కరణ త్వరలోనే ప్రారంభిస్తామని, ఆ ప్రారంభోత్సవానికి అందరూ కలిసికట్టుగా రావాలని పిలుపునిచ్చారు. తదుపరి బలిజ కులస్తులందరూ కలిసి విగ్రహం వద్దకు చేరుకుని పూలదండలు వేసి నివాళులర్పించేందుకు సిద్ధమవ్వగా, ధర్మవరం రూరల్ ఎస్సై వారితో ప్రస్తుతం అక్కడ పూలదండలు వేయడానికి అనుమతులు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్యుత లక్ష్మయ్య, రిటైర్డ్ ఎస్ ఐ శ్రీరాములు, కొండమీద రాయుడు, గుండ్లపల్లి ధనుంజయ్, పసుపులేటి కళ్యాణ్, పద్మరాజ, దాసరి సురేష్, పి. నాగభూషణం, భగవాన్ గొట్లూరు బలిజ సభ్యులు గుండ్లపల్లి రామ్మోహన్, చిరంజీవి, చంద్ర కాంత్, గంగాధర్, అమర, చిన్నంశెట్టి చెన్నకేశవులు బలిజ సంఘం మహిళలుపాల్గొన్నారు.

## గౌనివారిపల్లి సహకార సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సవితమ్మ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గౌనివారిపల్లి సహకార సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర చేనేత జోళి బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు వై రవిమోహన్ మరియు సీఈఓ సాయి నాయకులు హస్తకళ డైరెక్టర్ సోమశేఖర్, కన్వీనర్ బాలకృష్ణ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అమర్నాథ్, నిమ్మల శ్రీధర్ సుబ్బారెడ్డి, ఉత్తమ్ రెడ్డి, కమలవండ్లపల్లి శ్రీనివాసులు, వెంకట రంగారెడ్డి, వేణుగోపాల్, రాగమేకలపల్లి సూర్యనారాయణ, బూతులు వాండ్లపల్లి బాలకృష్ణ కమల వానపల్లి రామచంద్ర, కమలవండ్లపల్లి రఘు సీనపల్లి గోవిందప్ప, మల్లెల నరేష్, లక్ష్మయ్య, రెడ్డి చెరువు కట్ట కుమార్ మరియు మండల నాయకులు ఆధ్వర్యంలో సహకార సంఘం క్యాలెండర్ల ఆవిష్కరణ గోరంట్లలో ఘనంగా చేయడం అయినది. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు పాల్గొని జయప్రదం చేయడమైనది.

## ఘనంగా జరిగిన ప్రజాకవి వేమన జయంతి వేడుకలు..

**-ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి.**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: పట్టణంలోని కే. హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల నడుమ ప్రజాకవి వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్. కె .ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.... తెలుగు శాఖాధిపతి డా. ఎస్. షమీఉల్లా ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ....మహాకవి వేమన సత్యాన్వేషి. దార్శనికుడు అని అన్నారు. చిన్న చిన్న ఆటవెలది పద్యాల ద్వారా పేరుకు పోయిన మూఢ నమ్మకాలు, మూఢ విశ్వాసాల నుండి సమాజాన్ని ప్రక్షాళనం చేయడానికి ప్రయత్నించిన సంఘసంస్కర్త. హేతువాది అని తెలిపారు. వారి సిద్ధాంతాలు , ఆయన తాత్వికత ఈనాటి సమాజానికి, విద్యార్థి లోకానికి మార్గదర్శకం అని తెలిపారు. ప్రజల భాషలో ఆటవెలది పద్యాలలో అనేక విషయాలు చెప్పిమెప్పించిన మహాకవి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా ఎస్. చిట్టెమ్మ,డా. ఎస్ త్రివేణి, డా. ఎస్. షమీఉల్లా, డా ఎస్.గోపాల్ నాయక్. ఎ. కిరణ్ కుమార్. ఎస్ పావని, యం భువనేశ్వరి యం. పుష్పావతి , యం సరస్వతి, జి .మీనా, జి .ధనుంజయ, బి. అనంద్ తదితర... అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# తాడిమర్రిలో యోగివేమన జయంతి వేడుకలు



**తాడిమర్రి మేజర్ న్యూస్:-** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రాంగణంలో సోమవారం యోగివేమన జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో వెంకట రంగారావు, ఎంఈఓ కృష్ణమోహన్, వెంకటేశ్వర్లు, కస్తూర్బా గాంధీ పాఠశాల ఎసచవతీతీచ వాణిశ్రీ రెడ్డి ఆధ్వర్యం వహించారు.ముందుగా యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకట రంగారావు మాట్లాడుతూ, యోగివేమన తెలుగు సాహిత్యంలో గొప్ప తత్త్వవేత్తగా నిలిచారని, ఆయన రచించిన వేమన పద్యాలు సమాజానికి మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు. కులమత భేదాలు లేకుండా సమానత్వం, నైతిక విలువలు, మానవతావాదాన్ని వేమన తన పద్యాల ద్వారా ప్రజలకు చేరవేశారని అన్నారు.ఎంఈఓ కృష్ణమోహన్ మాట్లాడుతూ, విద్యార్థులు యోగివేమన బోధించిన సత్యం, ధర్మం, న్యాయం వంటి విలువలను తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, వేమన పద్యాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, వాటిని పాఠ్యాంశాలతో పాటు జీవిత పాఠాలుగా తీసుకోవాలని అన్నారు.కస్తూర్బా గాంధీ పాఠశాల ఎసచవతీతీచ వాణిశ్రీ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థినులు యోగివేమన ఆలోచనలను అలవర్చుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు యోగివేమన పద్యాలను పఠించి, ఆయన జీవితం మరియు సందేశాలపై ప్రసంగాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. యోగివేమన జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నైతిక విలువలు, సాహిత్యంపై ఆసక్తిని పెంపొందించిందని నిర్వాహకులు తెలిపారు

# తాడిమర్రి మండలంలో కంది పంట కోత ప్రయోగాలు



తాడిమర్రి మేజర్ న్యూస్ :- మండలంలోని వివిధ గ్రామాల్లో కంది పంటకు సంబంధించిన పంటకోత ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించారు. కంది దిగుబడి ఆధారిత భీమా పథకం అమలులో భాగంగా ఈ పంటకోత ప్రయోగాలను చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని తాడిమర్రి--1లో ఒకటి, తాడిమర్రి--2లో ఒకటి, నిడిగల్లు గ్రామంలో ఒకటి, కునుకుంట్ల గ్రామంలో నాలుగు, కొండమనాయనిపాలెం గ్రామంలో ఒకటి, నార్సింపల్లి గ్రామంలో ఒకటి చొప్పున మొత్తం ఎనిమిది కంది పంటకోత ప్రయోగాలను రైతుల పొలాల్లో నిర్వహించారు. ఈ ప్రయోగాల ద్వారా పంట దిగుబడులను నమోదు చేసి, భీమా లెక్కల కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నారు. నిర్వహించిన పంటకోత ప్రయోగాలలో సాధారణ స్థాయిలో దిగుబడులు నమోదైనట్లు అధికారులు గుర్తించారు. ఈ ప్రయోగాలు అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఇఫ్కో--టోకియో భీమా కంపెనీల ఆధ్వర్యంలో, ప్రభుత్వ యాజమాన్యంలో నిర్వహించబడ్డాయి. వ్యవసాయ శాఖ, గణాంక శాఖల పర్యవేక్షణలో భీమా కంపెనీల అధికారులు ప్రత్యక్షంగా హాజరై ప్రయోగాలను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో మండల గణాంక అధికారి సౌమ్య, మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్, వ్యవసాయ విస్తరణ అధికారి వైష్ణవి, విఆరచవతీతీచ ఓబులేష్, భీమా కంపెనీ అధికారి వాసు, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సంబంధిత రైతులు కూడా ఈ ప్రయోగాలలో భాగస్వాములయ్యారు.పంటకోత ప్రయోగాల ద్వారా పంట దిగుబడులపై స్పష్టత వస్తుందని, దీనివల్ల అర్హులైన రైతులకు భీమా పరిహారం సక్రమంగా అందే అవకాశముంటుందని అధికారులు తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న భీమా పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు

## సాదాసీదాగా

# సర్వసభ్య సమావేశం



అగళి మేజర్ న్యూస్: స్థానిక ఎంపీడీవో కార్యాలయము లో సోమవారం ఎంపీపీ రేణుక కామరాజ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు గైరు హాజరు కావడంతో జడ్పిటిసి సభ్యులు ఉమేష్ మరియు సింగల్ విండో అధ్యక్షులు కుమార్ స్వామి మండిపడ్డారు. తొలుతగా యోగివేమన జయంతి సందర్భంగా యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం వివిధ శాఖల అధికారులు సర్వసభ్య సమావేశంలో తమ శాఖలకు చెందిన ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ముఖ్యంగా మండల వ్యవసాయ అధికారి నాగరాజు మాట్లాడుతూ రైతులు చాలామంది ఈ కేవైసీ చేయించుకోలేదని దీనివల్ల పీఎం కిసాన్,అన్నదాత సుఖీభవ డబ్బులు రావడంలేదని కావున వెంటనే రైతులు తా ము సాగు చేస్తున్న పంట వివరాలను ఈ క్రాఫ్ బుకింగ్ నమోదుచేసుకోవాలని ఈ కేవైసీ చేసుకున్నట్లయితే ఫిబ్రవరిలో పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల ఖాతాలకు జమ అవుతాయని అన్నారు. రైతులు తాము సాగు చేసిన పంటలకు నానో యూరియా నానో డీఏపీ మాత్రమే వాడాలని అదేవిధంగా అవసరాల మేరకే వాడాలని సేంద్రియల ఎరువుల వాడలని, దీనివల్ల పంట దిగుబడి పెరుగుతుందని ముఖ్యంగా ఉలవలు,జిప్సం, ఎరువులను, సబ్సిడీ రేట్లతో రైతులకు అందించడం జరిగిందన్నారు. రైతులు పంటలకు అధికంగా యూరియా వాడటం వలన క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకం ఏపీవో మంజునాథ్ మాట్లాడుతూ గతంలో వాటర్ షెడ్ పథకంలో చేసినటువంటి 61 చెక్ డామ్ లు,చెక్ వాల్స్ కు జియో ట్యాగింగ్ చేసి రిపేర్ చేయడానికి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకింప చేసి భూగర్భ జల మట్టాన్ని పెంచడంలో భాగంగా మన పల్లె మన నీరు కార్యక్రమంలో ఫారం పండ్లు,ఫీడర్ చానల్స్, ఖండిత కందకాలు,బౌండరీ ట్రెండ్స్, చెరువులో పూడికతీత పనులు వంటి పనులు చేపట్టి నీటి సంరక్షణ చర్యలు బలోపేతం చేసే దిశగా ఉపాధి కూలీలకు విరివిగా పనులు కల్పించడం జరుగుతుందన్నారు .ముఖ్యంగా బౌండరీ ట్రంచ్ పను లు,ఫారం ఫండ్స్ పనులు చెక్కడాములు రిపేరి పండ్లమొక్కల పెంపకం ఫీడర్ చానల్స్ తదితర పనుల్లో కూలీలకు పనులుకల్పించడం జరుగుతుందన్నారు . హౌసింగ్ ఏఈ కిషోర్ మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలో ఇండ్లు లేని లబ్ధిదారులను గుర్తించి కొత్త ఇండ్ల మంజూరుకు 2762 మందికి ఇండ్లకు జియో ట్యాగింగ్ చేసి వారికి పొజిషన్ సర్టిఫికెట్లను మంజూరు చేస్తూ ఇంటి పట్టాలుపంపిణీ కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు, ఈ సమావేశానికి జడ్పిటిసి సభ్యులు ఉమేష్, కుమార్ స్వామి,ఎస్సై శోభారాణి, ఏఎసచవతీతీచ శ్రీరాములు,డైరెక్టర్ శివప్ప మార్కెట్ డైరెక్టర్ శివరాములు ఎంపీడీవో గంగాధర్, ఈఓఆర్డి పద్మ,, హాస్టల్ వార్డెన్ సికిందర్ భాష ఎంఈఓ 2చంద్రశేఖర్ నాయుడు , కోఆర్డినేటర్ వెంకటేష్ బాబు,ఎంపిటిసి సభ్యులు సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు

## చర్చిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి.



ధర్మవరం రూరల్ జనవరి 19 మేజర్ న్యూస్ మండల పరిధిలోని పోతుకుంట గ్రామం వద్ద గల క్రైస్తవ చర్చి పైన ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి చర్చిలో ఉన్న ఫర్నిచర్ ను ధ్వంసం చేశారు. దాడులు చేస్తూ నష్టాన్ని కలిగించారని చర్చ్ నిర్వాహకులు తెలిపారు. రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా అధికారులు గట్టి చర్యలు చేపట్టాలని వారి విజ్ఞప్తి చేశారు.

## సొల్లాపురం - కౌకుంట్ల మధ్య రహదారిపై ప్రమాదకరమైన గుంత

**పొంచి ఉన్న ప్రమాదం**
**తక్షణమే మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తుల డిమాండ్**





కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్ మండల పరిధిలోని సొల్లాపురం గ్రామం సమీపంలో ఉన్న సొల్లాపురం--కౌకుంట్ల గ్రామాల మధ్య వెళ్లే తారు రోడ్ రహదారిపై ప్రమాదకరమైన గుంత ఏర్పడింది. సొల్లాపురం గ్రామం నుంచి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఈ సమస్య తలెత్తినట్లు గ్రామస్తులు తెలిపారు. వర్షపు నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన చిన్న కాలువపై ఉన్న రోడ్డు భాగం క్రింద భాగాన పూర్తిగా గుంతపడి, అర్థం దారి కోతకు గురైంది. బయటకు కనిపించకపోయినా లోపల భాగం పూర్తిగా ఖాళీగా ఉండటంతో ఇది ఎప్పుడైనా పెద్ద ప్రమాదానికి దారితీయవచ్చని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి గుండా కనేకల్ నుంచి అనంతపురం వైపు వెళ్లే వాహనాలు, ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రయాణం చేస్తుంటారు. ప్రస్తుతం ఏర్పడిన గుంతను తక్షణమే సరిచేయకపోతే, మరికొన్ని రోజుల్లో రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరే ప్రమాదం ఉందని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ దారిని గమనిస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రానుపోను ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలగకముందే రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రమాదాన్ని నివారించాలని గ్రామస్తులు, ప్రయాణికులు రోడ్డు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## రాయలసీమ డివిజన్ ప్రెసిడెంట్‌గా సమీ హశ్రత్ నియామకం



కనేకల్లు, మేజర్ న్యూస్ : హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థ జాతీయ అధ్యక్షుడు మరియు స్థాపకులు హాజీ షేక్ ఆ సంస్థ యొక్క రాయలసీమ డివిజన్ ప్రెసిడెంట్ గా సమీ హస్రత్ ను నియమించారు. ఈ సందర్భంగా సమీ హస్రత్ మాట్లాడుతూ రాయలసీమ డివిజన్ ప్రెసిడెంట్ గా నియమించినందుకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు. రానున్న రోజులలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థ తరఫున పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలబడుతూ వారి కష్టానష్టాలలో అండగా నిలబడుతూ వారి అభివృద్ధికి తోడ్పడుతామని తెలిపారు. అదే విధంగా అన్యాయం జరిగిన పౌరుల విషయంలో కూడా న్యాయం కోసం సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటోను ముద్రించాలి
## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి డిమాండ్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఫోటోతో కూడిన కరెన్సీ నోట్లను ఇకనుంచి ముద్రించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత ఎం రాజు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కౌకుంట్ల రవి డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా ఉప తహసిల్దార్ భోగన్న గౌడ్ కు సంబంధిత వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవిర్భావానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని, వారి జ్ఞాపకార్థం మహనీయుని ఫోటోలు కరెన్సీ నోట్లపై ముద్రించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం పరిశీలించాలని, అదేవిధంగా కూటమి ప్రభుత్వం తమ విజ్ఞాపనాన్ని బలపరిచి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక్క కులానికే కాకుండా అన్ని కులాలకు సమాన హక్కులు కల్పించారని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ



నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తక్షణమే కరెన్సీ నోట్లపై డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఫోటోలను ముద్రించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. రాజు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు కోరుకుంట రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుల రామాంజనేయులు, హెచ్. బసవరాజు, సి సుధాకర్, హెచ్ రాజు, సి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా తయారీ పై దాడులు నిర్వహించిన ఎస్సై లోకేష్



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఐపార్లపల్లి గ్రామ చివర్లో నాటు సారా తయారీ చేస్తున్నారని, రాబడిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలసి మూకుమ్మడిగా దాడులు చేసి, నలుగురు ముద్దాయిలను పట్టుకుని 40 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నామని స్థానిక ఎస్ఐ లోకేష్ కుమార్ సోమవారం మీడియాకు తెలిపారు. నిందితులు సివి తండా, వైసి పల్లి, రాళ్ల అనంతపురం, కుర్లపల్లి గ్రామాలకు చెందిన సాలమ్మ, కవిత, తిప్పన్న, రమేష్ లుగా గుర్తించి కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కళ్యాణదుర్గం కోర్టు కు తరలించామని ఆయన చెప్పారు. క్షేత్ర స్థాయిలో నాటుసారా నిర్మూలన ధ్యేయంగా పని చేస్తానని ఆయన ఈ సందర్భంగా అన్నారు. దొరికిన నిందితులే మరొక సారి పట్టుబడితే, అటువంటి వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించి, రౌడీ షీటర్ కేసును బనాయిస్తామని ఆయన తెలియజేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సహకారం లేనిదే ఎవరు ఏమి చేయలేరు కనుక, మండల వ్యాప్తంగా ఎక్కడైనా సరే అసాంఘిక కార్యక్రమాలు కొనసాగించినా, ప్రోత్సహించిన అటువంటి వారి వివరాలు 9490108374 అనే నెంబర్ కు చేర వేస్తే వారి భరతం పడుతానని ఆయన ఈ సందర్భంగా మండల ప్రజలను కోరారు.

## వాహనాలకు తాడిపత్రి ఆర్.టి.ఓ సబ్-సెంటర్‌లోనే ఎఫ్.సి తనిఖీలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి

-ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య రాష్ట్ర అధికార ప్రతినిధి టి శ్రీనాథ్ బాబు

తాడిపత్రి, మేజర్ న్యూస్: వాహనాలకు ఎఫ్‌సి తనిఖీలను తాడిపత్రి ఆర్‌టిఓ సబ్–సెంటర్‌లోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య ఆధ్వర్యంలో తాడిపత్రి ఎమ్మార్వో కి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ప్రజా సమైక్య రాష్ట్ర అధికార ప్రతినిధి టి శ్రీనాథ్ బాబు మాట్లాడుతూ.. ప్రస్తుతం, తాడిపత్రి ఆర్.టి.ఓ. కార్యాలయంలో వాహనాలకు ఎఫ్‌సి తనిఖీల సేవలను నిలిపివేయడం జరిగింది. ప్రస్తుతం అనంతపురం ఆర్‌టిఓ కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. దీనివల్ల తాడిపత్రి ఆర్.టి.ఓ కార్యాలయం పరిధిలోని చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వాహన యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహన యజమానులు తాడిపత్రి నుండి అనంతపురం వరకు సుమారు 60కి.మీ ప్రయాణించాల్సి వస్తోంది. తాడిపత్రి నియోజకవర్గం చుట్టూ అనేక పరిశ్రమలు ఉన్నందున, ఇక్కడ పెద్ద సంఖ్యలో వాహనాలు ఉన్నాయి. ఇక్కడి నుండి అనంతపురం వెళ్లడానికి చిన్న వాహనాలకు సుమారు రూ.2వేలు, పెద్ద వాహనాలకు రూ.5వేలు అదనంగా ఖర్చు అవుతోంది. ఆర్.టి.ఓ అధికారులు మరియు ప్రభుత్వం చొరవ తీసుకుని, వాహన యజమానులు



ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, అన్ని వాహనాలకు ఎఫ్‌సి తనిఖీలను తాడిపత్రి ఆర్‌టిఓ సబ్–సెంటర్‌లోనే గతంలో మాదిరిగానే యధావిధంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సీ/ఎస్టీ ప్రజా సమాఖ్య తరపున, తాడిపత్రి ఆర్.టి.ఓ అధికారులు తమ ఉన్నతాధికారులతో మాట్లాడి, తాడిపత్రి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని, తాడిపత్రి నియోజకవర్గంలోని వాహనాలకు ఎఫ్‌సి (వాహన ఫిట్‌నెస్ సర్టిఫికేట్) తనిఖీలను తాడిపత్రి సబ్ సెంటర్ ఆర్.టి.ఓ కార్యాలయంలోనే నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని అభ్యర్థన చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రంలో టి.శివుడు. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి. ఆర్. పెద్దన్న. ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు.ఇరాక్. కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఆకలి తీర్చడమే అన్నదాన కార్యక్రమ లక్ష్యం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 118 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు.అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు.పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ అసెంబ్లీ మాజీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి,దాతలు ఆర్ . ఓబులేసు,చిన్న రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## కరవు భత్యం చెల్లింపులు సాంకేతిక లోపాలను సరిచేయండి - ఏపిటిఎఫ్



తాడిపత్రి, మేజర్ న్యూస్: కరవు భత్యం ( డి ఎ) చెల్లింపుల్లో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను తొలగించి, ప్రతి ఉద్యోగికి కరవు భత్య బకాయిలు అందేలా చర్యలు తీసుకోవాలని ఏ పి టి ఎఫ్ (ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్) రాష్ట్ర మాజీ అధ్యక్షుడు రఘురామిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం తాడిపత్రి ఉప ఖజానాధికారి మరియు తాడిపత్రి పురపాలక కమిషనర్ ని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం 2018, 2019 సంవత్సరములకు సంబంధించిన కరవు భత్య బకాయిల చెల్లింపుల ప్రక్రియకు శ్రీకారం చుట్టడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కానీ వివిధ సాంకేతిక కారణాల వల్ల అది తాడిపత్రి పురపాలక సంఘము మరియు యాడికి మండలాల్లో పని చేస్తున్న, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల కరవు భత్యం బకాయిలు జమ కాలేదని ఆయన పేర్కొన్నారు. బిముఖ్యమైన అంశాలు:బిసాంకేతిక లోపాలు:2022లో డిడిఓ లు సకాలంలో బిల్లులను సబ్మిట్ చేయకపోవడం వల్ల, మరియు డిడిఓ లు సబ్మిట్ చేసిన కొన్ని బిల్లులలో ఖజానా శాఖాధికారులు అభ్యంతరం తెలపడం వల్ల ఈ సమస్య ఏర్పడింది. ఆర్థిక నష్టం: దీనివల్ల ఉద్యోగ ఉపాధ్యాయులకు రూ.10,వేల నుండి 40 వేల వరకు రావలసిన మొత్తాలు జమ కాకపోవడంతో వారు నిరాశకు గురవుతున్నారు. అన్యాయం: ఈ విధంగా ఉద్యోగులకు అందాల్సిన బకాయిలు అందకపోవడం అన్యాయమని, వేల రూపాయలు నష్టపోవడం జరుగుతోందని తెలిపారు. డిమాండ్లు: ప్రభుత్వ ఆర్థిక శాఖ మరియు ఖజానా శాఖ అధికారులు వెంటనే స్పందించి సి. ఎఫ్.ఎం.ఎస్ లో పెండింగ్ లేదా రిజెక్ట్ చేయబడిన బిల్లులను తిరిగి సమర్పించుకొనుటకు, అన్ని శాఖలకు అందేలా ఆర్థిక శాఖ, ఖజానా శాఖ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఖజానాధికారి కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రఘురామిరెడ్డి, అధ్యక్షుడు, ఉపేంద్ర, ప్రధాన కార్యదర్శి జయచంద్ర, రాధాకృష్ణ, ప్రసాద్, సూర్యనారా యణరెడ్డి, నటరాజ, సోము, ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని

**సిపిఎం చేస్తున్న ఇంటింటి ప్రచారాన్ని జయప్రదం చేయండి**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణమూర్తి**

కూడేరు మేజర్ న్యూస్:-జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని సిపిఎం చేస్తున్న ఇంటింటి ప్రచారాన్ని జయప్రదం చేయండి అనిసిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణమూర్తి పిలుపును ఇ చ్చారు ఈ సందర్భంగాసోమవారం స్కూటర్ జాత ప్రారంభించి కూడేరు కదదరకుంట గ్రామంలోని ఉపాధి కూలీలు పనుల దగ్గర పరిశీలించి కరుట్లపల్లి తిమ్మాపురం నారాయణపురం చోళ సముద్రం గ్రామాలలో కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ స్వాతంత్ర్యం తర్వాత గ్రామీణ ప్రజలకు పని హక్కు గా వచ్చిన ఒకే ఒక చట్టం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం. 2005 లో అప్పటి కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీల ఒత్తిడితో ఈ చట్టం తెచ్చింది. దేశంలో మొట్టమొదటి సారి మన జిల్లాలోనే ఇది ప్రారంభించబడింది అని వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు, ఇతర వృత్తిదారులకు పని కల్పించి, ఆత్మహత్యలు, వలసలు తగ్గడానికి ఈ పథకం తోడ్పడింది. గత 18 సంవత్సరాలుగా ఈ పథకం వల్ల మన జిల్లా కొద్ది మేరకు అభివృద్ధి చెందింది. వ్యవసాయ పనులు లేని రోజుల్లో కూలీలకు పనులు కల్పించి అందుకుంది. సన్న చిన్నకారు రైతుల భూములు అభివృద్ధికి తోడ్పడింది. జిల్లాలో దాదాపు అన్ని మండలాల్లో ఉద్యాన పంటలు పెరగడానికి ఈ పథకమే ప్రధాన కారణం. అంతేకాదు మన గ్రామాల్లో రోడ్లు,



మురికికాల్వలు, పంచాయితీ, అంగన్ వాడీ భవనాల వంటి వాటిని కట్టడానికి ఈ ఉపాధి నిధులే కారణం. కరోనా కాలంలో ఉపాధిహామీ చట్టం లేకపోతే గ్రామాల పరిస్థితి దారుణంగా వుండేది అని ఇంతటి కీలకమైన ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం రద్దు చేసింది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ పథకానికి నిధులు తగ్గిస్తూ వచ్చింది. చేసిన పనులకు సకాలంలో బిల్లులు రాకుండా అడ్డుకుంది. కూలీలకు ఆటంకాలు కలిగించే అనేక నిబంధనలు పెట్టింది. ఇప్పుడు ఏకంగా ఉపాధి చట్టానికి ఉరి వేసింది అని తెలిపారు.గత 12 సంవత్సరాల్లో కొద్దిమంది గా ఉన్న సంపన్నులకు 16 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చిన మోడీ ప్రభుత్వం కోట్లమంది ఆకలి తీర్చే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడం దుర్మార్గం. అని రాష్ట్రంలో ని పాలక, ప్రతిపక్ష పార్టీలు కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఈ విధానాన్ని గట్టిగా అడ్డుకోవడం లేదు. అని ఊరూరా ప్రజలు కదిలితేనే పాత చట్టాన్ని కొనసాగించుకోగలం అని తెలిపారు.అందు కోసం ఈనెల 18 నుండి 21 వరకు సిపిఎం పార్టీ ఇంటింట ప్రచారం చేస్తుంది అని రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ మద్దతు ఇవ్వాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ కరీం సబ్ మండల నాయకులు వీరప్ప గౌడ్ రాధాకృష్ణ మల్లికార్జున మేకలు పెద్దన్న రాజు తదితరులు పాల్గొన్నారు

## పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కాలరాయడం దుర్మార్గం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను... కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కాలరాస్తుందని సిఐటియు నాయకులు విమర్శించారు. సోమవారం అనంతపురం రూరల్ మండలం సోముల దొడ్డి గ్రామంలో ఉన్న ఐఎంఎల్ డిపో కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా అమలు పోరాడి సాధించుకున్న కూలి రేట్లను, బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత .. ఎన్నో ఏళ్ళు పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను ఒక్క కలం పోటుతో నాలుగు కోడ్లగా



కుదించడం దుర్మార్గమన్నారు. వీటి పై భవిష్యత్తులో పోరాటం చేయవలసిన అవసరం ఉందని తెలియజేశారు. అనంతరం డిపో నూతన కమిటీని 13 మందితో ఎన్నుకున్నారు.గౌరవాధ్యక్షులుగా టి రామాంజనేయులు, మేస్త్రి ఎం. మారుతి ప్రసాద్ రెడ్డి ,అధ్యక్షుడు ఈ నాగార్జున రెడ్డి, కార్యదర్శి వై మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు డి. శ్రీనివాసులు కోశాధికారి సి. నల్లప్పలను ఎన్నుకున్నారు.

# పాత పావని హాస్పిటల్ ఆస్తి వివాదం!!

## శాంతిభద్రతలపై ముప్పు,ఎస్పీకి వృద్ధుడి ఫిర్యాదు!!

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్: అనంతపురం నగరంలోని సాయి నగర్ మూడవ క్రాస్?లో ఉన్న పాత పావని హాస్పిటల్ ఆస్తి వివాదం నేపథ్యంలో శాంతిభద్రతల సమస్య తలెత్తే ప్రమాదం ఉందంటూ, తిమ్మాపురం గ్రామానికి చెందిన మొగలి హనుమంత రెడ్డి (74) జిల్లా ఎస్పీ జగదీష్, కు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం

మొగలి హనుమంత రెడ్డి కుమారుడు మొగలి సత్యనారాయణ రెడ్డి (అనంతపురం నగరంలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నవారు)తో పాటు శ్రీనివాసరావు, రాఘవేంద్ర రెడ్డి, శ్రీమతి శ్రీలతలు కలిసి సాయి నగర్, 3వ క్రాస్?లోని పాత పావని హాస్పిటల్ భవనాన్ని సంయుక్త భాగస్వామ్యంగా కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఆస్తిలో సత్యనారాయణ రెడ్డికి 30 శాతం, శ్రీనివాసరావుకు 50 శాతం, రాఘవేంద్ర రెడ్డికి 15 శాతం, శ్రీలతకు 5 శాతం వాటాలు ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

కాలక్రమంలో భాగస్తుల మధ్య తీవ్ర భేదాభిప్రాయాలు తలెత్తి, పరస్పరం క్రిమినల్ కేసులు నమోదు కాగా, సదరు ఆస్తికి సంబంధించి సివిల్ కేసులు కూడా న్యాయస్థానాల్లో పెండింగ్?లో ఉన్నాయని ఫిర్యాదుదారు వివరించారు.

ఇదే వివాదంలో భాగంగా 23-11-2025న పాత పావని హాస్పిటల్ ప్రాంగణంలో విధ్వంసకర ఘటనలు చోటుచేసుకోవడంతో అనంతపురం 2వ పట్టణ పోలీస్ స్టేషన్?లో పరస్పరంగా క్రిమినల్ కేసులు నమోదైనట్లు తెలిపారు. ప్రస్తుతం తన కుమారుడు మొగలి సత్యనారాయణ రెడ్డి జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడని పేర్కొన్నారు.

ఈ పరిస్థితుల్లో, తన కుమారుడు జైలులో ఉండి ఎలాంటి సమాచారం లేకుండానే మిగిలిన భాగస్తులు కొంతమంది రౌడీ మూకలను వెంట తీసుకొని వివాదాస్పద పాత పావని హాస్పిటల్?లోకి అక్రమంగా ప్రవేశించి పనులు నిర్వహిస్తున్నారని విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిసిందని ఫిర్యాదులో ఆరోపించారు.

అనంతపురం నగర నడిబొడ్డున ఉన్న ఈ ఆస్తి విషయంలో ఇప్పటికే అనేక క్రిమినల్, సివిల్ కేసులు నడుస్తున్న నేపథ్యంలో, ఇలాంటి అక్రమ ప్రవేశాలు కొనసాగితే శాంతిభద్రతలకు తీవ్ర భంగం కలిగే అవకాశం ఉందని హనుమంత రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

అందువల్ల సంబంధిత కేసులు పూర్తిగా పరిష్కారమయ్యేంతవరకు పాత పావని హాస్పిటల్ ప్రాంగణంలోకి ఎవ్వరూ ప్రవేశించకుండా తగు నిషేధాజ్ఞలు విధించి, అక్కడ పోలీస్ రక్షణ ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీని ఆయన కోరారు.



# ముగిసిన క్రికెట్ టోర్నమెంట్..

### విజేత జట్టుకు 5000 ప్రోత్సాహక బహుమతి అందించిన ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : పుట్టపర్తి నియోజకవర్గం ఓడిసి మండలంలోని కొండకమర్ల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ గత వారం రోజులుగా ఎంతో ఆసక్తిగా సాగింది. సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ కి ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయ కర్త, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విజేతగా నిలిచిన కొండకమర్ల జట్టుకు ప్రోత్సాహక బహుమతిగా తన వంతు 5వేల రూపాయలను అందించారు. ఈ సందర్భంగా పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. క్రీడలు శారీరక మానసిక ఉల్లాసంతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో క్రీడలకు ఎప్పుడు ప్రాధాన్యత ఉంటుందని పత్తి చంద్ర శేఖర్ అన్నారు. కార్యక్రమంలో ఒడిసి మండల ఎస్సై మల్లికార్జున రెడ్డి, ఏఎంసి చైర్మన్ పూల శివ ప్రసాద్, ఏఎంసి డైరెక్టర్ పూల గోవర్ధన్, ఐటీ వింగ్ ఎం. విష్ణు వర్ధన్, నల్లమాడ మండల అధ్యక్షులు మహేష్,ఒడిసి మండల అధ్యక్షులు మేకల ఈశ్వర్, తెలుగుదేశం నాయకులు జాకీర్, టోర్నమెంట్ ఆర్గనైజర్ సతీశ్ , జనసేన నాయకులు వెంకటేశ్ నాయక్ శ్యామ్ పాల్గొన్నారు.

### విశ్వవిద్యాలయాలలో

# కుల వివక్ష అరికట్టేందుకు ప్రత్యేక చట్టం చేయాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : దేశంలోని విశ్వవిద్యాలయాల్లో కుల వివక్ష అరికట్టేందుకు.. ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వి ఎం రవిశంకర్ డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని ఎన్జీవో హోం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని విశ్వవిద్యాలయాలలో గత ఐదేళ్లలో కులవిక్ష ఆధారిత ఫిర్యాదులు 118% పెరిగి నట్లు యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ సుప్రీంకోర్టుకు సమర్పించిన గణాంకాలు వెల్లడించిందని, కుల వివక్ష రూపుమాపడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు. 2019-20 లో నమోదిత ఘటనలు 173 ఉండగా ఆ సంఖ్య 2023 24 నాటికి 378 కి పెరిగిందనీ, సంబంధించి నేషనల్ టాస్క్ ఫోర్స్ సిఫారసులు ఆధారంగా నాలుగు రోజుల క్రితం క్రిమినల్ అప్పీల్ నంబర్ 1425 ఆఫ్ 2025 లో అమిత్ కుమార్ , ఇతరులు వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా , ఇతరులు కేసులో రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ఇచ్చిన అధికారాల క్రింద సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఖచ్చితంగా ఆదేశాలను అమలు చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేటగిరీలో టీచింగ్ , నాన్ టీచింగ్ ఖాళీలను 4 నెలలలో భర్తీ చేయడం, విద్యార్థుల స్కాలర్షిప్లు నాలుగు నెలలలో విడుదల చేయడం, విద్యార్థులను పరీక్షలు రాయకుండా నిరోధించడం ఆపాలని, హాస్టల్స్ నుంచి విద్యార్థులను బయటకు పంపించడం ఆపాలని, క్లాస్ రూమ్ లో పాఠాలను వినకుండా చేయడం ఆపాలని, విశ్వవిద్యాలయం లోని ఒక కిలోమీటర్ పరిధిలో ఆసుపత్రులను ఏర్పాటు చేయాలని ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్నల్ కంప్లైంట్ సెల్స్, ఈక్వల్ ఆపర్చునిటీ సెల్స్ పకడ్బందీగా పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు రవికుమార్ పాల్గొన్నారు.

# పెరిగిన బోర్వెల్ రేట్లకు రైతులు సహకరించాలి

### - బోర్ వెల్ యజమానుల విజ్ఞప్తి



రాయదుర్గం, మేజర్ న్యూస్: బోర్ వెల్ విడిభాగాలతో పాటు మెయింటెనెన్స్ ఖర్చులు పెరుగుతున్న దృష్ట్యా మేము కూడా రేట్లు పెంచక తప్పడం లేదని, కావున రైతులు సహకరించాలని బోర్వెల్ అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు మెచ్చిరి నాగరాజురెడ్డి, బుడిమేపల్లి సుభాన్, అంబాపురం ఆనందరెడ్డి కోరారు. ఈ మేరకు వారు పెరిగిన బోర్ వెల్ విడిభాగాల రేట్లను ప్రభుత్వం తగ్గించాలని కోరుతూ అనంతపురం రోడ్డు, రైల్వే ట్రాక్ పక్కన ఉన్న ఖాళీస్థలంలో బోర్వెల్ వాహనాలను నిలిపి ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా హ్యామర్ రేటు రూ.43 వేలు ఉండగా ప్రస్తుతం రూ.65వేలకు, మూడువేల అడుగులు మాత్రమే ఉపయోగించే బిట్ ధర రూ.23వేలు ఉండగా రూ. 48 వేలకు పెంచారని తెలిపారు. అలాగే బోర్వెల్ హెల్పర్ కూలీ నెలకు రూ.12 వేలు ఉండగా రూ.15వేలకు, డిల్లర్ జీతం నెలకు రూ.35 వేలు ఉండగా రూ.50 వేలకు పెంచారన్నారు. అలాగే మెయింటెనెన్స్ ఖర్చులు కూడా రోజు రోజుకు పెరిగిపోతున్నాయన్నారు. మేము కూడా బోర్వెల్ వేయడానికి ప్రస్తుతం రూ.105 లు రైతులతో వసూలు చేస్తుండడంతో గిట్టుబాటు కావడం లేదని వాపోయారు. పెరిగిన రేట్లకు అణుగుణంగా మేము కూడా బోర్వెల్ ధరలను అడుగుకు రూ.10 లు పెంచుతున్నట్లు వారు తెలిపారు. అంటే అడుగు ధర రూ.105 నుండి రూ.115 లకు పెంచుతున్నామని, కావున బోర్లు వేసుకునే రైతులు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బోర్ వెల్ నిర్వాహకులు కుమార్ రెడ్డి, మహేష్, తిమ్మారెడ్డి, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అడ్డగోలు నిర్ణయాలు సరైనవి కావు..

### గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ :కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత జీవో నంబర్ 117 ను రద్దు చేసి తొమ్మిది రకాల బడులను ఏర్పాటు చేశారు. అందులో మోడల్ ప్రైమరీ పాఠశాలను ఏర్పాటు చేసి పి ఎస్ హెచ్ యం పోస్టు క్రియేట్ చేసి ఆంధ్రప్రదేశ్లో విద్యను బలోపేతం చేయాలని నిర్ణయించారు. అయితే ప్రభుత్వం అనుకున్నది ఒకటి చేస్తున్నది మరొకటిలా ఉందని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు గుజ్జల శివయ్య మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంద్రనాథ్ అన్నారు. ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది సబ్జెక్టు టీచర్లను బలవంతంగా మోడల్ ప్రైమరీ పాఠశాలకు పిఎస్ హెచచవతీతీచంలుగా పంపి పాఠశాలలో విద్యను బలోపేతం చేయమని ఇప్పుడు చూస్తే పాఠశాల విద్యాశాఖ విడుదల చేసినటువంటి ఉత్తర్వులలో పిఎస్ హెచచవతీతీచం లను పరిపాలన బాధ్యతలకు మాత్రమే పరిమితం చేయకుండా నిర్వీర్యం చేశారు. పిఎస్ హెచచవతీతీచం గా వచ్చిన ఉపాధ్యాయులు ఇటీవల ప్రభుత్వం విడుదల చేసినటువంటి ఉత్తర్వులపై మండిపడడం జరుగుతుంది. ఎందుకు మోడల్ ప్రైమరీ పాఠశాల ఏర్పాటు చేయాలి అందులో సబ్జెక్ట్ టీచర్లను మోడల్ ప్రైమరీ హెచచవతీతీచంలుగా ఎందుకు క్రియేట్ చేయాలి క్రియేట్ చేసిన తరువాత వారి పాలనా విధానానికి ఎందుకు సరైన సమాచారం ప్రభుత్వ ఉత్తర్వులు పొందుపరచలేదు దీనిని వ్యతిరేకిస్తున్నామన్నారు. కావున గతంలో ఏదైతే సబ్జెక్టుని బోధించారో వారి వారి స్థానాలకు తిరిగి పంపాలని. రాబోవు బదలీలలో పిఎస్ హెచచవతీతీచం గా పంపిన ఉపాధ్యాయులకు తిరిగి వారి వారి సబ్జెక్టులకు వెళ్లడానికి అనుమతి ఇవ్వాలని కోరడమైనది. బేసిక్ స్కూల్ 1 నుండి 10వ తరగతి వరకు ఉన్నటువంటి పాఠశాలను ప్రాథమిక తరగతులు గా వేరుచేసి వాటికి కొత్త యుడైస్ కోడ్ ఇచ్చి విద్యకు అంతరాయం లేకుండా చూడాలని ప్రభుత్వానికి విన్నపిస్తున్నామన్నారు. పిఎస్ హెచచవతీతీచం లను పూర్తిగా పరిపాలనకే పరిమితం చేయాలి. లేనిపక్షంలో ఉద్యమ కార్యాచరణ ప్రకటన చేస్తామని ఒక సందర్భంలో గిరిజన ఉపాధ్యాయ సంఘ అధ్యక్షు ప్రధాన కార్యదర్సులు ప్రకటించారు.





# రానున్న ఆర్థిక సంవత్సర బడ్జెట్ రూపకల్పన పై సమీక్ష సమావేశం..

అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి చాంబర్ లో సోమవారం సాయంత్రం బడ్జెట్ రూపకల్పనకై సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 గాను సవరణలు, రానున్న ఆర్థిక సంవత్సరం 2026-27 కు అంచనాలు రూపొందించాలని అదేవిధంగా రూపొందించి సమయములో ఎటువంటి అలసత్వం వహించకుండా ప్రతి ఒక్క అంశం పైన క్షుణ్ణంగా పరిశీలించి వాటి యొక్క రూపకల్పన చేయాలని కమిషనర్ ఆదేశించారు. సమావేశం లో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ సెక్షన్, సాధారణ పరిపాలన విభాగం స్టాఫ్ అందరూ ఈ సమావేశం లో పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ



**అమడగూరు, మేజర్ న్యూస్:** మండలంలోని పూలకుంటపల్లి రైతు సేవా కేంద్రం నందు సోమవారం ఏవో వెంకటరమణ చారి రైతులకు నానో ఏరియాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అని రైతులకు పంటలకు యూరియా వాడకంపై అవగాహన కల్పించారు. తమ సూచించిన విధంగానే పంటలకు యూరియా వేయాలని, అధిక మోతాదులో మించి వాడకూడదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏ ఈ ఓ రమేష్ నాయక్, ఎంపీఈఓ రోజా పాల్గొన్నారు.

## వేమన చిత్రపటాలు వితరణ



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని కటారుపల్లి నందు ప్రజాకవి యోగివేమన జయంతి వేడుకలలో భాగంగా పారిశుద్ధ్య కార్మికుల శ్రమను గుర్తించి మండల తెదేపా నాయకుడు దొనకొండ ఆనంద్ ఆధ్వర్యంలో వేమన చిత్రపటాలను అందించారు. ఇది వేమన జయంతి వేడుకల్లో పారిశుద్ధ్య కార్మికులు అందించి నటువంటి సేవలకు వారి యొక్క శ్రమను గుర్తించి ధోనకొండ ఆనంద్ యోగివేమన చిత్రపటాలను వారికి ఆలయ ప్రాంగణం నందు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శివ నారాయ ణస్వామి, కదిరి మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, తహశీల్దార్ బాబురావు, ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీపీ గజ్జల సోమశేఖర్ రెడ్డి, ఎసచవతీతీచ సుమతి, పలువురు నాయ కులు పాల్గొన్నారు.

## ప్రజా వేదికకు అధికారులు డుమ్మా



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పెద్దవడుగూరు తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి పలు శాఖల అధికారులు దూరంగా ఉంటున్నారు. ఉదయం 11:30 అయినప్పటికీ కేవలం 6 శాఖాలవారే హాజరుకాగా అందులో కూడా విద్యుత్ శాఖ వారు సంతకం పెట్టి వెళ్ళిపోయారు. ఇక్కడ తాసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న ఉషారాణిని కలెక్టర్ ఆఫీసు స్పందనకు అటాచ్ చేయడంతో డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వరమ్మ ప్రజలకు అందుబాటులో ఉన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలని ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన స్పందన కార్యక్రమానికి అధికారుల నుండే స్పందన లేకపోవడం ప్రభుత్వ లక్ష్యానికి గండి కొడుతుంది. కేవలం నాలుగు వినతులే రావడం ప్రజలకు కూడా స్పందన పై నమ్మకం పోయినట్లుగా కనిపిస్తుంది.

## ఘనంగా యోగివేమన జయంతి



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** ప్రముఖ తెలుగు మహాకవి యోగి వేమన జయంతి సందర్భంగా మండలంలోని రెడ్డి సామాజిక వర్గం నాయకులు, కార్యకర్తలు తెలుగుకవి యోగివేమన చిత్రపటానికి పూల మాలవేసి, అలాగే కేకు కోసి ఘనంగా జయంతిని నిర్వహిం చారు. స్థానిక హైవే రోడ్డు నందు యోగివేమన విగ్రహం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తు న్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ తెలుగు మహాకవి మహాకవి యోగివేమన రచనల ద్వారా రచనల ద్వారా గ్రామీణ ప్రాంతాల వారికి సులభమైన రీతిలో రచన చేపట్టి సామాజిక మార్పు తెచ్చిన వ్యక్తి అని వేమన గురించి మాట్లాడారు. ప్రజా కవి యోగివేమన కవితలు, పద్యాల ద్వారా చక్కటి భావం కలిగి అందరికీ అర్థమయ్యే రీతిలో తన కవితలను రచించారని పేర్కొన్నారు. అనంతరం భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పిట్ట ఓబులరెడ్డి, కుర్లి రంగారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట, ఎద్దుల రామసు బ్బారెడ్డి, వైకాపా మండల కన్వీనర్ లక్ష్మిరెడ్డి, ఉత్తమ రెడ్డి, సర్పంచ్ శివశంకర్ రెడ్డి, మెడికల్ స్టోర్ శ్రీనివాస్ రెడ్డి, గోపీనాథ్ రెడ్డి, రామస్వామి రెడ్డి, మనోహర్ రెడ్డి, బయపరెడ్డి, మధుసూదన్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి పురుషోత్తం రెడ్డి, కోళ్ల కృష్ణారెడ్డి, శ్రీనివాస్ నాయక్, తో పాటు పలువురు యువ కులు, పెద్దలు పాల్గొన్నారు.

# చెత్త సేకరణపై శిక్షణ

**నార్పల మేజర్ న్యూస్:** మండలంలోని బొశీదలవాడ గ్రామం లో సుప్రీం ఎల్ టి సి లో భాగంగా ఈరోజు ఇంటింటి చెత్త సేకరణ పై మూడు రోజుల రెసిడెన్షియల్ ట్రైనింగ్ ప్రారంభమైనది జిల్లా నలమూల నుండి 50 మంది డిప్యూటీ ఎంపీడీవోలు పంచాయతీ అభివృద్ధి అధికారులు ఇక్కడ మూడు రోజులు ఉండి ఇక్కడ జరుగుతున్న ఇంటింటి చెత్త సేకరణ గురించి అవగాహన పొందుతారు. ఈ కార్యక్రమం ప్రారంభం లో ఎంపీడీఓ మమతా దేవి, ఈ కార్యక్రమం నిర్వాహకులు సౌజన్య కుమారి, ఉప సర్పచ్ శ్రీ ఆలం వెంకట నర్సానాయుడు మాట్లాడుతూ.....గ్రామ పంచాయతీకి ఇంటింటి చెత్త సేకరణల ఈ స్థాయి కి తీసుకురావడానికి ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి అధికారులుగా పంచాయతీ సెక్రెటరీ, డి పి ఆర్ సి టీం వారు చాలా రోజులు శ్రమించి ప్రజలకు అవగాహన కల్పించి గ్రామాన్ని పరిశుభ్రవంతమైన స్వచ్ఛ బొందలవాడగా తీసుకురాగలిగామని ఇది ఆరోగ్యానికి సంబంధించిన అంశమని, గ్రామ ప్రజలు ఆరోగ్యాంగా ఉండడం చాలా అవసరం అని తెలియజేశారు. రాష్ట్ర పరిశీలకులు శ్రీ అమర్నాథ్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ శ్యామల శిక్షణ, డిపిరసి, సచివాలయ సిబ్బంది కార్యక్రమలో




పాల్గొన్నారు.ఇందులో భాగంగా ఈ మూడు రోజులు ఇంటింటికి వెళ్లి బొండాలవాడ లో తడి చెత్త పొడి చెత్త ఏ విధంగా పరిశుధ్య కార్మికులకు ఏ విదంగా అందిస్తున్నారని తెలుసుకోవడమే గాక, ఆ చెత్తను ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ నందు ఏవిధంగా వర్మి కంపోస్టు గా తయారు చేస్తారు అనేదానిపై వచ్చిన వారు శిక్షణ తీసుకుంటారని తెలియజేశారు. ఈ శిక్షణా నిర్వహణకు అన్ని వసతులు సక్రమంగా నిర్వహించామని పంచాయతీ కార్యదర్శి బి శ్రీనివాసులు తెలియజేశారు.

## జెండర్ రిసోర్స్ సెంటర్ ని ప్రారంభించిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్

**పామిడి మేజర్ న్యూస్** మండలంలో జ్యోతి మండల సమైక్య వారు ఏర్పాటు చేసిన జెండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు, యువనేత గుత్తి మరియు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు,ముందుగా జ్యోతి మండల సమాఖ్య వారు గుమ్మనూరు ఈశ్వర్ గారికి ఘన స్వాగతం పలికారు, జెండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభించిన అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అనేక పథకాలను మహిళలకు ఇవ్వడం జరిగింది మహిళలకు ఉచిత బస్సు, ఏడాదికి 3గ్యాస్ సిలిండర్ లాంటి అనేక పథకాలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందించింది అలాగే ఈ రోజున జ్యోతి మండల సమాఖ్య వారి ఆధ్వర్యంలో జెండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభించి మహిళలకు 635 సంఘాలకు గాను 3247 మందికి 37 కోట్ల 32 లక్షలు రూపాయలు అందించడం జరిగినది అలాగే మహిళలు మాట్లాడుతూ జ్యోతి మండల సమాఖ్య వారి ఆధ్వర్యంలో జెండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభించడం మాకు చాలా సంతోషకరమని మహిళలను ఆదుకునే




ప్రభుత్వం అంటే అది ఏకైక ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వమే మహిళలు తెలియజేశారు,అలాగే ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి మరియు గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం వారి తనయుడు గుత్తి మరియు పామిడి ఇంచార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ రుణపడి ఉంటామని తెలియజేశారు...ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ మరియు మండల చీణూ కూటమి నాయకులు కార్యకర్తలు మరియు అనుబంధ కమిటీ సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 37వ వార్డులో సీసీ రోడ్డుకు భూమి పూజ..



**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:-** హిందూపురం ముద్దిరెడ్డిపల్లి 37వ వార్డులో 92 కోట్ల నిధులలో భాగంగా సిసి రోడ్డు కు భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్మన్ డి ఇ రమేష్ కుమార్, ఎమ్మెల్యే బాలకృష్ణ పిఏ వీరయ్య, నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, పిఏ బాలాజీ, టిడిపి పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్ సీనియర్ టిడిపి నాయకులు నాగరాజు, 37వ వార్డు మాజీ కౌన్సిలర్ బాలయ్య వీరాభిమాని బండారు బాలాజీ, 37 వార్డు కౌన్సిలర్ మహాలక్ష్మి నాగేంద్ర , 18 వ వార్డు కౌన్సిలర్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ మండల కన్వీనర్ డీకే బాబు ఆర్థిక సహాయం



**తలుపుల, మేజర్ న్యూస్:** తలుపులలోని సంగం బజార్ నందు నివాసం ఉండే పెయింటర్ మస్తాన్ వలి అనా రోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న తలుపుల వైసిపి మండల కన్వీనర్ చింతకుంట కృష్ణారెడ్డి (డీకే బాబు) ఆయన ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెబుతూ ఆయన కార్యాలయం నందు 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబాన్ని ఎటువంటి ఆపద వచ్చిన ఆదుకుంటానని అభయమిచ్చారు. ఎంతోమందికి ఆర్థిక సహాయం చేసిన ప్రధాత డీకే బాబు కార్యక్రమంలో మహబూబ్ బాషా, ప్రభు, మూల, రెహమాన్, షాను, అమీర్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆనందం వ్యక్తం చేసిన గ్రామస్తులు



**చిలమత్తూరు మేజర్ న్యూస్:-** చిలమత్తూరు మండలం శెట్టిపల్లి పంచాయితీ పరిధిలోని కమ్మయ్యగారి పల్లి గ్రామానికి నూతనంగా తారు రోడ్డు పనులు ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న రోడ్డు సౌకర్యం కలగడంతో రాకపోకలు సులభతరమయ్యాయని ప్రజలు తెలిపారు. నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు, మండల కోఆర్డినేటర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో శెట్టిపల్లి పంచాయితీ పరిధిలోని కమ్మవారిపల్లి గ్రామానికి కూడా నూతన తారు రోడ్డును ఏర్పాటు చేస్తున్నారు. సుమారు ?72 లక్షల వ్యయంతో ఈ రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ అభివృద్ధి పనులతో గ్రామాల మధ్య అనుసంధానం మెరుగుపడుతుందని, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభమవుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. రోడ్డు మంజూరు చేసి పనులు ప్రారంభించినందుకు పంచాయితీ ప్రజలు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ టీడీపీ నాయకులు మల్లి రెడ్డి, ప్రవీణ్, విజయ్ కుమార్, గంగాధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండ మండల పరిషత్ లో యోగి వేమన జయంతి



**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం ఎంపీడీవో ఆఫీస్ నందు యోగి వేమన జయంతి నిర్వహించారు ఈ కార్యక్రమం లో ఎంపీడీవో కేశవరెడ్డి డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు నాయక్, ఏ పి ఓ జగదీష్ ఈసీ జగదీష్, టెక్నికల్ అసిస్టెంట్ పవిత్ర, ఇతర టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్ మారుతి మంజునాథ్ శ్రీకాంత్,ఇతర ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీడీవో సిబ్బంది ఈ కార్యక్రమం నిర్వహించారు.

## చిగతూర్పి మరియు కుంబర నాగేపల్లి లో ఉచిత పశువైద్య శిబిరం



గుడిబండ మేజర్ న్యూస్ : గుడిబండ మండలం కేంద్రంలోని చిగతూర్పి,కుంబర నాగేపల్లి గ్రామాల్లో చంద్రన్న ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించాగా ఈ కార్యక్రమం చిగతూర్పి మాజీ ఎంపీటీసీ భోజరాజు,తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు వీరి ఆధ్వర్యంలో మరియు పశు వైద్యాధికారులు గొర్రె కాపరి కృష్ణమూర్తి మందెంలో గొర్రెలకు ఉచితంగా మందులు టీకాలు వేసి ఈ కార్యక్రమం ప్రారంభంబించారు.

## లేపాక్షిలో ఘనంగా యోగివేమన జయంతి వేడుకలు



**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లేపాక్షిలో, కంచిసముద్రం గ్రామంలో యోగివేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రెడ్డి కులస్తులు యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి వచ్చిన రెడ్డి కులస్తులకు పంచడం జరిగింది , వేమన రచించిన పద్యాలు ఎందరికో ఆదర్శంగా నిలిచాయి ఎందరికో ఆదర్శంగా నిలిచాయని వారి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రెడ్డి జేఏసీ జిల్లా గౌరవఅధ్యక్షుడు అంజినరెడ్డి , భాస్కర్ రెడ్డి, గంగిరెడ్డి, శ్యాం ప్రసాద్ రెడ్డి, తిప్పారెడ్డి , ప్రభాకర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, దత్తు రెడ్డి, ఆదినారాయణ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రముఖ వాస్తు పండిట్ ధనుంజయ స్వామికి ఘన సన్మానం



**మడకశిర మేజర్ న్యూస్:** స్థానిక పట్టణ పరిధిలో ఉన్న శ్రీ భూమానంద ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ వాస్తు పండిట్ ధనుంజయ స్వామికి సోమవారం కర్ణాటక రాష్ట్రం మధుగిరి పట్టణానికి చెందిన దేవరాజు , ముద్దమ్మ, నాగరాజు ధనుంజయ స్వామికి శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం స్వామివారికి వారు పాద పూజ చేసి స్వామివారి ఆశీస్సులను అందుకున్నారు.

## టీడీపీ కార్యకర్తకు నివాళి అర్పించిన ధర్మతేజ, టీడీపీ నాయకులు



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-** మండల పరిధిలోని విట్లంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త కాటా తిమ్మప్ప అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనల మేరకు గ్రామానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని చెప్పిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ , మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కర్లకుంట రామాంజనేయులు, బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, బొమ్మగానిపల్లి మాజీ సర్పంచ్ తిమ్మప్ప చౌదరి, రాజేష్, భీమలింగ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో యోగివేమన జయంతి వేడుకలు

**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లేపాక్షి లోని తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో యోగివేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా కార్యాలయ సిబ్బంది యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం వారు మాట్లాడుతూ వేమన పద్యాలు ఎందరకో స్ఫూర్తిదాయకమని వారి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ కుమార్ రెడ్డి, ఏవో శ్రీలత, హౌసింగ్ ఏఈ నరేష్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది కులాయప్ప, పంచాయితీ కార్యదర్శి నాగరాజు ఇతర అధికారులు పాల్గొనడం జరిగింది.

# కుంచిటి ఒక్కలిగల అభివృద్ధి కోసం కృషి చేస్తా

### -చైర్మన్ లక్ష్మీనారాయణ



**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 19:** మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం నందు సింగల్ విండో ప్రెసిడెంట్ గణేష్ వారి సన్నిహితులతో కలిసి రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణకు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఒక్కలిగుల ఆర్థిక మరియు విద్యాభివృద్ధిలో తన వంతు బాధ్యతగా వారి అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం మీ అభిమానానికి అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పరిపాలనలో కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు దీపం పథకం, మహిళలకు ఆర్టీసీ నందు ఉచిత ప్రయాణం, నిరుద్యోగులకు నియోజకవర్గానికి పరిశ్రమలు తీసుకువచ్చి ఉపాధి కల్పించడం, హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులకు నీళ్లు అందించడం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం వంటి సంక్షేమ పథకాలతో ప్రజలకు సంతృప్తి పరిచాయని అలానే నియోజకవర్గంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి నేతృత్వంలో నియోజకవర్గం అభివృద్ధి బాటలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు నాగవనపల్లి మంజునాథ్, టిఎన్టియుసి కార్యదర్శులు మంజన్న, రామ్మూర్తి, వలస పంచాయితీ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బిఎస్ నాగరాజు, క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప, జనసేన నాయకులు శివకుమార్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## సాల్మన్ హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

### -ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు శివన్న



**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 19:** దళిత మందా సాల్మన్ హత్యకు పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించాలని వైకాపా ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు ఉప్పర్లపల్లి శివన్న అన్నారు. ఆయన మాట్లాడుతూ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లా గురుజాల నియోజకవర్గం మాచవరం మండలం పిన్నెల్లి గ్రామానికి చెందిన దళిత మంద సాల్మన్ ను టిడిపికి చెందినవారు అత్యంత కిరాతకంగా దాడి చేసి చంపారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పిన్నెల్లి గ్రామ దళితులకు రక్షణ లేదని వందలాది కుటుంబాలు ఇతర గ్రామాల్లో దాచుకొని భయభ్రాంతులతో బతుకుతున్నారన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగమంటే దళితులను గ్రామాలు వదిలిపోయేలా చేస్తూ కనిపించిన వారిని దారుణంగా చంపడమేనని ప్రశ్నించారు. సాల్మన్ పై ఇనుప రాడ్లతో దాడి జరిగి ప్రాణాపాయస్థితిలో ఉన్న అతనిపైనే కేసు నమోదు చేయడం విడ్డూరమన్నారు. దళితులపై జరుగుతున్న దారుణాలన్ని స్థానిక ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కను సన్నల్లోనే జరుగుతున్నాయని అధికారాన్ని అడ్డం పెట్టుకొని బరితెగించి దాడులు చేయించడం మంచి పద్ధతి కాదన్నారు. మంద సాల్మన్ దారుణ హత్యకు ప్రోత్సహించిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నిందితులను కాపాడాలని చూస్తున్న సీఐలపై హత్య కేసు నమోదు చేయాలన్నారు. ఘోరంగా హత్య గావించబడ్డ మంద సాల్మన్ మృతదేహాన్ని బంధువులు, దళితులను కడచూపు చూడనీయకుండా అంక్షలు పెట్టి కర్కశత్వాన్ని చాటుకున్నారని ఆవేదన చెందారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి దళిత, గిరిజనులపై విచ్చలవిడిగా దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు పెట్రేగిపోతున్నాయని ఆయన అన్నారు.

## ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు రుణపడి ఉంటాం

### – ఎస్సీ కమిషన్ మెంబర్ ఎన్. టి.రామాంజినమ్మ



**హిందూపురం మేజర్ న్యూస్:** - తెలుగుదేశం పార్టీలో ఒక సామాన్య కార్యకర్తగా పనిచేసినందుకు తనకు ఎస్సీ కమిషన్ మెంబర్ పదవి రావడానికి కృషిచేసిన హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఎస్సీ కమిషన్ నెంబర్ ఎన్ .టి.రామాంజినమ్మ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం అంబేద్కర్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ కమిషన్ మెంబర్ రామాంజినమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు నడిపిస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఈ పార్టీలో పనిచేసిన వారికి క్రియాశీలకమైన పదవులు ఇచ్చారన్నారు. ఎస్సీ కమిషన్ మెంబర్ హోదాలో దళితులకు న్యాయం చేసే దిశగా సాయి శక్తి వంచన లేకుండా పనిచేస్తానన్నారు. సీఎం చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ఈనెల 21 న విజయవాడలో ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆమె బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, కౌన్సిలర్ సతీష్, నాయకులు మోద శివ, గంగాధర్, మూర్తి, కదిరప్ప, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సినీ హీరో వరుణ్ తేజ్ పుట్టినరోజు వేడుకలు



**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:-** హిందూపురం పట్టణంలో జనసేన మండల అధ్యక్షుడు చక్రవర్తి (చక్రి) ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమం నందు సినీ హీరో కొణిదల వరుణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా ఘనంగా వృద్ధుల చేత కేక్ కటింగ్ నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షుడు చక్రవర్తి మాట్లాడుతూ మెగా ఫ్యామిలీ అభిమానులు అందరి తరపున కొణిదల నాగేంద్రబాబు తనయుడు వరుణ్ తేజ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆశ్రమంలో ఉన్న వృద్ధులు ప్రతి ఒక్కరూ వారి ఆశీస్సులతో హీరో వరుణ్ తేజ్ ను దీవించారన్నారు. ఈ కార్యక్రమంలో లింగ, అంజి పృథ్వీ ,మారుతి , ఇందు, ఈశ్వర్ ,అవినాష్ నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కమిషనర్ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీఎన్జీవో సంఘం నాయకులు



**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్:** ఏపీ ఎన్జీ జీవో జిల్లా అధ్యక్షులు జక్కుల మాధవ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ బాలా స్వామి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఆఫీసులో ఉద్యోగుల సమస్యల పైన చర్చించడం జరిగినది. మున్సిపల్ పరిధిలో పనిచేయుచున్న శానిటరీ ఇన్స్పెక్టర్ ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు. కమిషనర్ తో శాలువాతో సత్కరించి ఏపీఎన్జీవో రాష్ట్ర సంఘ డైరీ, క్యాలెండర్ ను అందించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రవికుమార్, కోశాధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్ బాబు, జిల్లా నాయకులు హరి,సుదర్శన్,మురళి తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌కుమార్‌రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే కందికుంట



**కదిరి, మేజర్‌న్యూస్ :** ప్రజాకవి యోగివేమన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది. అందులో భాగంగానే సోమవారం గాండ్లపెంట మండలం కటారుపల్లి గ్రామంలో యోగివేమన జయంతి వేడుకలు కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ అధ్యక్షన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగానే ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పవన్‌కుమార్‌రెడ్డిని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథిలు మెమొంటోలు అందజేసి, దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగానే పవన్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యే కందికుంట ధన్యవాదాలు తెలిపారు.

## మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్‌న్యూస్ :** కదిరి నియోజకవర్గంలోని కటారుపల్లి గ్రామంలో విశ్వకవి యోగివేమన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందగా.. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ఏర్పాట్లను గావించడం జరిగింది. వేమన జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర బీసీ, చేనేత, జౌళిశాఖ మంత్రి సవితమ్మ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె.పార్థసారథి, రాయదుర్గం,కల్యాణదుర్గం ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, అలిమినేని సురేంద్రబాబు, మాజీ ఎమ్మెల్సీగుండమల తిప్పేస్వామిలు హాజరయ్యారు. వారి రాక సందర్భంగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఘన స్వాగతం పలికారు. ఆపై వేమన ఆలయంతో పాటు వేమన జీవ సమాధిని విశిష్ట అతిథులు దర్శించారు.ఆపై నిర్వహించిన యోగివేమన జయంతోత్సవాల కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, కదిరి ఆర్డీఓ వీవీఎస్ శర్మ, ఇతర అధికారులు ఉన్నారు.

## వైయస్సార్సీపి కార్యకర్త మృతికి సంతాపం తెలిపిన నాయకులు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ మేజర్ పంచాయతీ పరిధి లోని చిల్లగుర్రపల్లి గ్రామానికి చెందిన వైఎసఆర్‌సీపీ పార్టీ కార్యకర్త గంగయ్య అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడని విషయం తెలుసు కున్న ఆ పార్టీ మండల కన్వీనర్ చిట్టి బాల ఆదినారాయణ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి పోరక రమణ తదితరులు గ్రామానికి వెళ్లి భౌతిక అని సంద ర్శించి, పూలమాలలు వేసి గంగయ్య కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. ఓ మంచి కార్యకర్త నీపార్టీ కోల్పోవడం బాధాకరమని నాయకులు తెలిపారు. పార్టీ అన్ని విధాల కుటుంబానికి అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు ఈ కార్య క్రమంలో రమణ, అశోక్, శంకర, శివయ్య, ముని స్వామి, శివ తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులు అందరికీ డిఏ, అరియర్స్ బకాయిలను విడుదల చేయాలి

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల విద్యాధికారి- 1 వెంకటాచలపతి కి డి.ఏ, ఆరియర్స్ ప్రభుత్వం వెంటనే చెల్లించేలా జడలు తీసుకోవాలని ఏపీటీఎఫ్ నాయకులు విన్నవించడం జరిగింది. ప్రభుత్వం ఇటీవల సంక్రాంతి కానుక గా ఉపాధ్యాయులు అందరికీ డిఏ బకాయిలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో కొద్ది మంది ఉపాధ్యాయులకు డిఏ బకాయిలు వారి ఖాతాలో జమ కావడం జరిగింది. ఆయా జిల్లాల్లో ఆయా మండలాల్లో డి ఎ, ఆరియర్స్ బిల్లు సబ్మిట్ చేసే సమయంలో నిర్ణీత గడువు లోపల సబ్మిట్ చేసిన టువంటి బిల్లులకు ప్రభుత్వం అరియర్స్ ను విడుదల చేసిందనీ వారి ఖాతాల్లోకి జమ చేసింది అయితే నిర్ణీత గడువు తరువాత తర్వాత సబ్మిట్ చేసిన బిల్లు తాలూకు అమౌంట్ ఉపాధ్యా యుల ఖాతాల్లో పడలేదు.2003 మునుపు ఉద్యోగంలో చేరినా ఉపాధ్యాయులకు పిఎఫ్ ఖాతాలో జమ కావాల్సి ఉంది కానీ పైన తెలిపిన విధంగా నిర్ణిత గడువు తర్వాత సబ్మిట్ చేసిన బిల్లులకు డి.ఏ జమ కాలేదు అయితే ప్రభుత్వం మళ్ళీ వెసులుబాటు కల్పించి జీతాల వెబ్సైట్లో డి ఎ ఆరియర్ బిల్లు ఎనేబుల్ అయినప్పుడు, అరియర్స్, డిఏ బిల్లును మంజూరు చేసేలా చూడాలని ఎంఈఓ కు ముదిగుబ్బ మండలం ఏపీటీఎఫ్ తరఫున గౌరవాధ్యక్షులు పీరు నాయక్, అధ్యక్షుడు నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి వి.షబ్బీర్ భాష, గౌరవ సలహాదారు సైపుల్ల, కుల్లాయప్ప ఉపా ధ్యాయులు నాగేంద్ర గౌడ, ఆంజనేయులు, గంగరాజు విన్నవించుకున్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు సహకరించండి

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** స్థానిక హైవే రోడ్డు జంక్షన్ నందు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు చేయడానికి సోమవారం హిందూ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో శివాజీ శివాజీ విగ్రహం ఏర్పాటుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ఉపా ధ్యక్షులు హరి, బిజెపి నాయకులు రంగారెడ్డి, మరియు నీలకంఠ రెడ్డి, కిష్టప్ప, శ్రీనివాసులు, ఆకుతోటపల్లి వాసులు, మహిళలు, పలువురు యువకులు పాల్గొన్నారు.

### అలజడులు సృష్టించే కుట్ర చేస్తున్న

# వైసీపీ నాయకులు

**- రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** యన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఆధ్వ ర్యంలో సంక్రాంతి పండుగను రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటుంటే వైసీపీ నేతలు మాత్రం ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టి ప్రజలను భయభ్రాంతులచ్చి చేసేందుకు హత్యా రాజకీయాలకు, అలజడులు సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకట రమణ ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ తుని నియోజకవర్గం కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, బీసీ నేత లాలం బంగారయ్యను వైసీపీ నేతలు అతి కిరాతకంగా హతమార్చారు.. అధికారం కోల్పోయామని జీర్ణించుకోలేక అలజడులు సృష్టించే కుట్ర.. అలాగే పనికిమాలిన డైలాగ్స్ రప్పా రప్పా అంటూ పిలుపునిచ్చి, దాడులకు ప్రోత్సాహం ఇది జగన్ మోహన్ రెడ్డి పార్టీ నాయకులు కుట్ర, బడుగు, బలహీన వర్గాలపై వైసీపీ నేతలు దమనకాండకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. వైసీపీ నేతలకు బీసీలంటే గిట్టదు, అంచలంచెలుగా ఎదిగి గుర్తింపు తెచ్చుకుంటున్న బీసీ నేతలను అణచివేయడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైసీపీ నేతలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటోంది తప్పు చేసిన వారిని ఎవరినీ వదిలిపెట్టదు.వైసీపీ హయాంలో జగన్ అండతో వైసీపీ నేతలు బీసీలపై దమనకాండకు పాల్పడ్డారు.. ఇప్పుడు కూడా అదే ధోరణితో వ్యవహరిస్తున్నారు, వైసీపీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రాజ్యాంగం ఇచ్చిన 34 శాతం రిజర్వేషన్లలో కోత పెట్టడం వల్ల 16,800 బీసీ ప్రతినిధులు రాజ్యాంగబద్ధమైన పదవులకు దూరమయ్యారు. బీసీ సబ్ ప్లాన్ నిధులు రూ. లక్ష కోట్లు దారి మళ్లించారు, ఆదరణ రద్దు చేశారు,బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని దెబ్బతీ సి ఇప్పుడు బీసీలపై వేధింపులకు పాల్పడుతున్నారు. జగన్ రెడ్డి పాలనలో బీసీలకు జరిగింది అడుగడుగునా అవమానమే, జగన్ రెడ్డి సొంత జిల్లా ప్రొద్దుటూరులో చేనేత వర్గానికి చెందిన నందం సుబ్బయ్యను రోడ్డు మీదే అత్యంత కిరాతకంగా హత్య చేశారు. అమర్ నాథ్ గౌడ్ ను నడిరోడ్డుపై పెట్రోల్ పోసి నిప్పంటించి చంపారు. జగన్ మోహన్ రెడ్డి కుల రాజకీయాలను బీసీ రాజకీయంగా నాశనం చేయాలని పూనుకున్నాడని మీడియా మిత్రులతో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకట రమణ ఆరోపించారు.

## కంది పంట కోత ప్రయోగాలు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సానేవారిపల్లెలో సోమవారం వ్యవ సాయ శాఖ అధికా రులు కందిపంట దిగుబడి గుర్తించ దానికి పంట కోత ప్రయోగాలు నిర్వ హించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో మండల వ్యాప్తంగా సుమారు 9500 ఎకరాలలో ప్రధాన, అంతర్గత పంటగా కందిని సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖరీఫ్ సీజన్లో సాగుచేసిన కంది పంట దిగుబడి గుర్తించడానికి పంట కోత ప్రయోగాలు చేపట్టడం జరిగిందన్నారు. సానేవారిపల్లెలో ఎంపిక చేసిన రైతుల పొలంలో ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాల మేరకు పంటకోత ప్రయోగాలు నిర్వహించడం జరిగిందని, కోసిన పంటను 15 రోజుల అనంతరం దిగుబడి ఏ మేరకు వచ్చింది గుర్తించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ప్రారంభ నెలలో జూన్ జూలై మాసాలలో ఏర్పడ్డ వర్షాభావ పరిస్థితి కారణంగా వేలాది రూపాయలు వెచ్చించి సాగుచేసిన వేరుశనగ పంట దెబ్బ తినడం జరిగిందని, ఆదుకుంటుందనుకున్న కంది సాగు వర్షా భావ పరిస్థితి, చీడపీ డల కారణంగా దెబ్బతినిందని రైతులు పేర్కొన్నారు. వేరుశనగ, కంది సాగు ద్వారా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా రైతులు కోరారు. మండల వ్యాప్తంగా 9500 ఎకరాలలో కంది పంట సాగు చేయడం జరిగిందని, రైతుల నుండి ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటాలు 8 వేల రూపాయల చొప్పున కొనుగోలు చేయనున్నట్లు, ఆసక్తి కలిగిన రైతులు స్థానిక రైతు సేవా కేంద్రాలలో తమ వివరాల నమోదు చేసుకోవా లని ఏవో రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బండి మల్లికార్జున, రైతులు కేశవ, వెంకట శివయ్య, కృష్ణయ్య, గంగాద్రి, ఏ ఈ ఓ మనోహర్ నాయక్, పవన్ కుమార్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మతుల బారిన ఆర్టీసీ బస్సులు

**- అవస్థలు పడుతున్న ప్రయాణికులు**



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి నుంచి వివిధ ప్రాంతాలకు తిరుగుతున్న ఆర్టీసీ బస్సులు ఆకస్మాత్తుగా ఎక్కడబడితే అక్కడ ఆగిపోతున్నాయి . ప్రయాణికులకు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ప్రధాన సమస్య గత కొన్ని రోజులుగా కొనసాగుతోంది. కొత్తచెరువు నుండి నల్లమాడ మీదుగా రాగానిపల్లి, గోపేపల్లి, రామాపురం, బొగ్గలపల్లి, యాకాల చెరువుపల్లి, కొండమ నాయన పాలెం, వరిగిరెడ్డిపల్లి, మీదుగా కదిరికి వెళ్లాల్సి ఉంది. అయితే ఈ ప్రధాన రహదారిలో ఆర్టీసీ బస్సులు మరమ్మ తుకు గురవు తుండడం తరచూ జరుగుతోంది. ఆర్టీసీ అధికారుల మరమ్మతులు సక్రమంగా నిర్వహించకపోవడం చేతనే ఈ పరిస్థితిని ఏర్పడుతున్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివిధ పనులు పైన వెళ్లాల్సిన ప్రయాణికులు బస్సులు మరమ్మతులకు గురవుతున్నడంతో సకాలంలో పూర్తిగా చేయవలసిన పనులు పూర్తిగా కాకుండా అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు ప్రయాణికులు వాపోతున్నారు. ఇది ఇలా ఉండగా ఆర్టీసీ బస్సులు ఉదయము నుంచి సాయంత్రం వరకు వేలాపాల లేకుండా సమయ పాలన పాటించకుండా బస్సులు తిరుగుతు న్నాయి. ఒకేసారి రెండు మూడు బస్సులు ఒకదాని ముందు ఒకటి వరుసగా వెళ్తుండ డంతో ఇటు ఆర్టీసీకి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారుతున్నాయి. సకాలంలో సమయ పాలన పాటించిన ట్లయితే ఆర్టీసీకి కూడా ఆదాయం సమకూరి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కలుగు తాయని ప్రయాణి కులు పేర్కొంటు న్నారు. ఇప్పటికైనా అధికారులు సమయ పాలన పాటించే విధంగా చర్యల చేపట్టి మరమ్మతులకు గురైన ఆర్టీసీ బస్సులను సకాలంలో మరమ్మ తులు ఇలా ఎక్కడప డితే అక్కడ నిలిచి పోవని ప్రయాణికుల పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నత ధికారులు చర్యలు చేపట్టి సమయపాలన పాటించే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రయాణికులు పేర్కొంటున్నారు.

### లోకోజిపల్లిలో యోగివేమన

# జయంతి వేడుకలు

**అమడగూరు, మేజర్ న్యూస్:** మండలం లోకోజీపల్లి ఉన్నత పాఠశాలలో ప్రజాకవి యోగివేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. టీచర్ శంకర మాట్లాడుతూ ప్రజాకవి యోగి వేమన జయంతి కార్యక్రమంమండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల లోకోజిపల్లి గ్రామంలో నిర్వహించారు జరిగింది. ప్రముఖ సంఘసం స్కర్త ఆధ్యాత్మిక తత్వవేత్త యోగి వేమన పాదస్పర్శతో పునీతమైన ఈ నేల ఆణిముత్యాల వంటి ఆటవెలది పద్యాలతో తెలుగు జాతికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడు యోగివే మన మానవీయ జీవన సిద్ధాంతాన్ని కుల మతాలకు అతీతంగా చాటి చెప్పిన ప్రజాకవి వేమన మానవతా విలువలు మృగ్యమై పోతున్న ఆధునిక యుగములో మను షుల్లో పరివర్తన తెచ్చి భావితరాలకు సంస్కారవంతమైన జీవితాన్ని ఇచ్చారు అనంతరం వేమన శతక పద్యాలు గల పుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివశంకర్ గ్రామంలో గల అక్షరాస్యులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామం పెద్దలు ఆరోగ్యశాఖ సిబ్బంది అంగన్వాడి ఆయా ఆశ కార్య కర్తలు పాల్గొన్నారు.





## కందుల కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు సహకరించండి

**రాప్తాడు మేజర్ న్యూస్** : మండల పరిధిలోని కందుల కొనుగోలు కేంద్రం వద్ద మండలంలోని రైతుల సహకరించాలని మార్క్ ఫీడ్ నిర్వాహకులు రైతులకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి కందుల కొనుగోలు కేంద్రానికి ఎక్కువ మోతాదులో కందులు తీసుకొని రైతులు వస్తున్నారని , అలా కాకుండా గ్రామాల వారీగా రైతులు వస్తే కేంద్రం వద్ద ఇబ్బందులు లేకుండా ఉంటాయని సూచించారు. మండలంలోని రైతులందరూ ముందుగా సూచించిన గ్రామాల వారు రావాలని తెలిపారు. ఇప్పటివరకు కొనుగోలు కేంద్రంలో మండలంలో నుంచి వచ్చిన రైతుల నుండి 100 టన్నుల కందులు కొనుగోలు చేసి రైతులకు బిల్లులు అందించామని వాటన్నింటినీ ప్రభుత్వ గోదాముకు తరలించామని తెలిపారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తేదీల వారీగా గ్రామాల నుండి కందులను తీసుకురావాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో భోగినేపల్లి రాము, సూరి రైతులు తదితరులు పాల్గొన్నారు .

## అనారోగ్యంతో బాధపడుతున్న యూనియన్ సభ్యుడు రాజాకు ఆర్థిక చేయూత



**మడకశిర, మేజర్ న్యూస్** : స్థానిక పట్టణంలో ఉన్న సింహగిరి ఫోర్ వీలర్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ లో సభ్యుడైన రాజా గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.. ఈ విషయం తెలుసుకున్న సింహగిరి ఫోర్ వీలర్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సంజీవ్ గౌడ్ ఆధ్వర్యంలో సభ్యులు సోమవారం అక్కడికి చేరుకుని అనారోగ్యంతో బాధపడుతున్న రాజాను పరామర్శించారు. ఈ సందర్భంగా యూనియన్ తరపున సభ్యుడు రాజాకు వారు 5వేల వంద రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు సంజీవ్ గౌడ్,గౌరవ అధ్యక్షులు ఈరప్ప, ఉపాధ్యక్షులు రవి, సెక్రటరీ సైఫుల్ల, జాయింట్ సెక్రటరీ అనిల్,, ట్రెజరరీ సోము, యూనియన్ సభ్యులు ఉపేంద్ర,, శ్రీనివాసులు, జేబీ ఉల్లా, కాళ, దాదు, నరసింహ, రమేష్ బాబు, నందీష్ తదితరులు పాల్గొన్నారు.